




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదివారం 8-6-2025 పేజీలు: 15

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


### మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం

# ఇక లేరు



**విశాఖపట్నం, జూన్ 7, మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం (86) శనివారం మధ్యాహ్నం కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయనకు పరిస్థితి విషమించడంతో కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న రాజకీయ నాయకులు, సన్నిహితులు, అభిమానులు సంతాపం ప్రకటించారు. పల్లా సింహాచలం 1994లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో విశాఖపట్నం-2 శాసనసభ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. పల్లా సింహాచలం కాంగ్రెస్ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి పార్టీలో వివిధ హోదాల్లో పని చేసి 1983లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనససభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి స్వతంత్ర అభ్యర్థి వాసుదేవరావు ఈశ్వరపుపై స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయాడు. ఆయన ఆ తరువాత తెలుగుదేశం పార్టీలో 1989లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనససభ ఎన్నికలలో పెందుర్తి శాసనసభ నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి గుడివాడ గురునాథరావు చేతిలో (తరువాయి 2వ పేజీలో)

# చమురు వదిలిస్తున్నారు!



- బంకుల్లో మోసాలు షురూ
- శివారు ప్రాంతాల్లో మీటర్ ట్యాంపరింగ్ ఆరోపణలు
- తనిఖీలు నిలిపేసిన పౌరసరఫరాలు, లీగల్ మెట్రాలజీ అధికారులు
- రెచ్చిపోయిన పలువురు వ్యాపారులు
- వాహనదారులతో దురుసు ప్రవర్తన ఘటనలు

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**



ఒక పరిశ్రమలో ఉద్యోగానికి వెళ్లేందుకు కార్మికుడు గోపి ఉదయం ఆటోనగర్ పెట్రోల్ బంక్‌లో 100 రూపాయిల పెట్రోల్ కొట్టించాడు. సాయంత్రం అగనంపూడి జంక్షన్ దాటిన తరువాత పెట్రోల్ లేకపోవడంతో బైక్ ఆగిపోయింది. రాత్రి తిరిగి బంక్ వద్దకు వచ్చి అడిగితే.. ఆ షిఫ్ట్‌లో ఉండేవారిని అడగండి అంటూ బంక్ సిబ్బంది కసురుకోవడంతో విస్తుపోయాడు. తగరపువలసకు చెందిన శ్రీను విజయనగరానికి వెళ్తూ ఆనందపురం దగ్గర్లోని బంక్‌లో రూ.200 పెట్రోల్ కొట్టించగా.. విజయనగరం వెళ్లి వచ్చే దారిలోనే రిజర్వ్‌కు వచ్చేసింది. తర్వాత రోజు పెట్రోల్ బంక్‌కు వెళ్లి అడిగితే.. మా బంక్‌లో ఆయిల్ కొట్టించారనడానికి ఆధారమేంటని ప్రశ్నించి పంపించేశారు. ఇటీవల కాలంలో జిల్లా శివారు ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల్లో మోసాలు పెరిగిపోతున్నాయి. ఉదయం 10 గంటల లోపు రాత్రి 9 గంటల తర్వాత ఈ తరహా మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. నగర పరిధిలోనూ కొన్ని బంకుల్లో మోసాలకు పాల్పడుతూ.. వినియోగదారుల్ని బురిడీ కొట్టిస్తున్నారు. కానీ.. అధికారులు (తరువాయి 2వ పేజీలో)

# అప్పన్న కొండపై మారని తీరు..!!

- మొబైల్ ఫోన్లతో అప్పన్న ఆలయ ప్రతిష్ఠను మంట గలుపుతున్న భక్తులు
- ఆలయ ప్రాంగణంలోకి మొబైల్ ఫోన్లు, కెమెరాల అనుమతి ?
- ఆలయంలో ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పెడుతున్న కొందరు భక్తులు
- ఆలయం లోపలికి మొబైల్ ఫోన్ల నిషేధం ఉన్న పాటించని వైనం
- కొందరు భక్తులతో ఆలయ భద్రతకు ముప్పు..!!
- మొబైల్ నిషేధం కఠినంగా అమలు చేయాలని పలువురు అభ్యర్థన

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**



ఆలయాలు పవిత్రతను కొందరు భక్తులు అపవిత్రం చేస్తున్నారు. నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఆలయాలలో వచ్చేటప్పుడు ఎలా ఉండాలో అనేది మర్చిపోతున్నారు. అక్కడ ఆలయ సిబ్బంది కూడా తాము డ్యూటీకి వచ్చామా విధులు నిర్వహించమా తిరిగి ఇంటికి వెళ్ళామా అనేది చూస్తున్నారు తప్ప ఆలయ పవిత్రత దెబ్బతింటున్న విషయాన్ని పట్టించుకోవడం లేదు.సింహాచలం సింహాద్రి అప్పన్న ఆలయంలో కొన్నాళ్లగా భక్తుల చేస్తున్న హడావిడి హద్దు మీరు తుంది.ఆలయ నియమ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి నచ్చినట్టు వ్యవహరిస్తున్నారు. మొబైల్ ఫోన్లు పట్టుకొని నేరుగా ఆలయంలోకి ప్రవేశించి లోపల అంతర్భాగంలో ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పెడుతున్నారు.

ఇది నిబంధనలకు విరుద్ధం అయినప్పటికీ భక్తులు పట్టించుకోవడం లేదు. దేవుడు అంటే అసలు భయం లేకుండా పోయింది. సెల్ఫోన్ పేరిట ఆ దేవునితోనే పరాచకాలు (తరువాయి 2వ పేజీలో)

## రాష్ట్రపతి పర్యటన వాయిదా



**విశాఖపట్నం,జూన్ 7, మేజర్ న్యూస్:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖ పర్యటన వాయిదా పడింది. ఈనెల 10వ తేదీన విశాఖలో జరగనున్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరు కావలసి ఉంది. పలు కారణాల వల్ల రాష్ట్రపతి హాజరు కాకపోవడంతో మొదటి స్నాతకోత్సవాన్ని వాయిదా వేస్తున్నట్టు కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన తదుపరి తేదీని త్వరలోనే తెలియచేస్తామని తెలిపారు.

# తొలగిన కోర్టు స్టే



- రూ. 500 కోట్ల అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్
- 18 నుంచి 21 నెలల్లో పనులు పూర్తి చేస్తాం
- ఎంపీ శ్రీభరత్ వెల్లడి

**విశాఖపట్నం, రీజినల్ బ్యూరో చీఫ్:** విశాఖ రైల్వే స్టేషన్లో జరగనున్న అభివృద్ధి పనులకు అడ్డంకిగా ఉన్న కోర్టు స్టే తొలగిపోవడంతో సుమారు 500 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని, ఈ పనులు 18 నుంచి 21 నెలల్లో పూర్తవుతాయని విశాఖ ఎంపీ శ్రీభరత్ తెలియజేశారు. శనివారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ రైల్వే స్టేషన్లో ఇప్పుడున్న ఎనిమిది ప్లాట్ ఫార్ములతో (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

# చమురు వదిలిస్తున్నారు!



మాత్రం చోద్యం చూడడం మినహా తనిఖీలు చేపట్టిన దాఖలాలు లేవు.

### బంకుల్లో మోసాలు?

వాహనంలో పెట్రోల్ లేదా డీజిల్‌ను నింపడం చాలా సులభమైన పనిలా అనిపించవచ్చు. అయితే బంకుల్లో మోసాలపై అప్రమత్తంగా లేకపోతే నష్టపోయే అవకాశాలుంటాయి. ఎక్కువ మొత్తంలో ఇంధనం కొడుతున్నట్లు చూపిస్తూ.. తక్కువ లీటర్లు కొట్టి మోసం చేస్తున్నారు. కొన్ని బంక్‌లు అత్యాధునిక సాంకేతికత వినియోగించి మోసాలకు పాల్పడుతున్నాయి. మీటర్ పూర్తి మొత్తాన్ని చూపిస్తున్నా.. 3 నుంచి 5 శాతం కంటే తక్కువ ఆయిల్‌ని రాకుండా నిలిపేస్తున్నారు. ఉదాహరణకు మీటర్ రీడింగ్‌లో అంతా బాగానే ఉన్నట్లు అనిపించినా, రూ.1000 విలువైన పెట్రోల్ కొట్టమంటే.. వాహనంలో రూ.950 నుంచి 970 విలువైన ఆయిల్ మాత్రమే అందిస్తున్నారు.మీటర్లలో సెట్టింగ్ చేయడం వల్లే ఈ తరహా మోసాలు ఎక్కువవుతున్నాయి. ఇటీవలే రామ్ నగర్‌లోని పెట్రోల్‌బంక్‌లో వినియోగదారుడిపై సిబ్బంది దాడికి పాల్పడిన ఘటన కూడా.. దీనికి సంబంధించిందే.

### పెట్రోల్, డీజిల్‌లో నీరు?

కొన్ని పెట్రోల్ బంక్‌లలో ఇంధనం నింపుతుంటే.. పెట్రోల్, డీజిల్‌తో పాటు కొంత మేర నీరు కూడా వస్తోందని వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. నీళ్లు కలవడం వల్ల బైక్‌లు, కార్లు ఇంజిన్లు మొరాయిస్తున్నాయంటూ వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బంకుల్లోని ట్యాంకర్ల అడుగు భాగంలో సబ్‌మెర్సిబుల్ మోటర్ పంప్ ఉంటుంది. ఇందులోకి కొన్ని సందర్భాల్లో నీరు చేరిపోతుంటుంది. ఆయిల్ ద్వారా ఆ నీరు వాహనాల ఆయిల్ ట్యాంక్‌లలోకి వచ్చేస్తోంది. పెట్రోల్ బంక్‌లు నిర్వహణ సరిగా లేనందు వల్లే ఈ తరహా సమస్యలు తలెత్తుతున్నాయి.

### తనిఖీలు నిల్

పెట్రోల్ బంకుల్ని తరచూ తూనికలు కొలతల శాఖ, పౌర సరఫరాల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలి. లీటర్ పెట్రోల్‌లో ఏమైనా కోత వేస్తున్నారా.? పూర్తిస్థాయిలో పాయింట్లు వస్తున్నాయా లేదా.?ఎక్కడైనా పాయింట్స్ జంప్ అవుతున్నాయా.? పెట్రోల్ నాసిరకంగా వస్తుందా.? వినియోగదారులకు సరైన సౌకర్యాలు అందుతున్నాయా లేదా.? అనే అంశాల్ని ఆకస్మికంగా తనిఖీ చేసి.. లోపాలు కనిపిస్తే.. చర్యలు తీసుకోవాలి. కానీ.. గత ఆరు నెలల కాలంగా జిల్లాలో ఎక్కడా తనిఖీలు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. నాణ్యత విషయంలో ఫిర్యాదులు వస్తుంటే.. కొందరు పౌర సరఫరాల శాఖ సిబ్బంది తూతూ మంత్రంగా తనిఖీలకు వెళ్లడం.. బంకు యజమానుల నుంచి తమకు రావల్సిన సొమ్ములు దండుకొని విడిచిపెట్టెయ్యడం నిత్యకత్యంగా మారిపోయింది. కొందరు తూనికలు కొలతల శాఖ, పౌర సరఫరాల శాఖ అధికారులు, సిబ్బందికి పెట్రోల్ బంకుల నుంచి నెలవారీ మామూళ్లు అందుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే.. ఎలాంటి ఫిర్యాదులొచ్చినా.. చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకట్రెండు సార్లు ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆకస్మిక తనిఖీలు చేస్తామని ముందస్తుగానే బంకులకు సమాచారం ఇస్తుండటంతో.. వారంతా అప్రమత్తమవుతున్నారు. దీంతో.. మోసాలేవీ బయటపడటం లేదన్నది జగమెరిగిన సత్యం.

### ఇన్‌స్పెక్షన్ యాప్ ఏమైంది?

బంకుల్లో నాణ్యత, సౌకర్యాలపై ప్రభుత్వం గానీ, అధికారులు గానీ దృష్టి పెట్టిన దాఖలాలు కనిపించడం లేదు. గతంలో ప్రత్యేకంగా రూపొందించిన ఇన్‌స్పెక్షన్ యాప్ ఇపుడు ఏమైందన్నది తెలియరావడం లేదు. జిల్లా పరిధిలో ఉన్న 88 పెట్రోల్ బంకుల్లో గత ఏడాది కాలంలో ఆకస్మిక తనిఖీలు చేసిన సందర్భాలు లేవు. దీంతో బంకుల నిర్వాహకులు కొందరు మళ్లీ మోసాలు షురూ చేశారు. గతంలో ఉన్న ఇన్‌స్పెక్షన్ యాప్‌ని కూడా వినియోగించకుండా వదిలేసినట్లు తెలుస్తోంది. దీంతో.. వినియోగదారుల జేబులకు బంకుల యజమానులు చిల్లులు పెడుతూ.. వచ్చిన లాభాల్ని పౌర సరఫరాల శాఖ సిబ్బందితో పంచుకుంటున్నారనే విమర్శలొస్తున్నాయి. ప్రతిరోజూ రూ.లక్షల్లో ఇంధన మోసాలు జరుగుతున్నా.. అధికారులు చోద్యం చూస్తుండటంపై వినియోగదారులు మండిపడుతున్నారు.

# మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం ఇక లేరు

19,903 ఓట్ల తేడాతో ఓడిపోయారు. పల్లా సింహాచలం 1994లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో విశాఖపట్నం- 2 శాసనసభ నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి మరియదాస్ పై 21773 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆయన 1999లో ఎన్నికలలో పోటీ చేయలేదు. ఆయన తిరిగి 2004లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో విశాఖపట్నం-2 శాసనసభనియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి సారిపల్లి రంగరాజు చేతిలో 51010 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆయన కుమారుడు పల్లా శ్రీనివాసరావు రెండుసార్లు గాజువాక నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ టీడీపీ ఏపీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

### చంద్రబాబు సంతాపం

పల్లా సింహాచలం మృతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. పల్లా శ్రీనివాస్ తో చంద్రబాబు నాయుడు ఫోన్లో మాట్లాడి సానుభూతి తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థించారు. విశాఖపట్నం-2 ఎమ్మెల్యేగా 1994లో గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి సింహాచలం కృషి చేశారని కొనియాడారు. పల్లా కుటుంబ సభ్యులకు సీఎం ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

### హోం మంత్రి పరామర్శ

టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం భౌతికకాయానికి హోం మంత్రి అనిత నివాళులర్పించారు. పల్లా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్మిక శాఖ మంత్రి సుభాష్ పరామర్శ పల్లా సింహాచలం మృతి విచారకరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ సంతాపం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలోని పల్లా శ్రీనివాసరావు నివాసానికి వెళ్లి సింహాచలం మృతదేహానికి నివాళులు అర్పించారు.

# అప్పన్న కొండపై మారని తీరు..!!

ఆడుతున్నారు. ఆలయం బయట జరిగే ఘటనలు మాత్రమే కాకుండా ఆలయంలో జరిగే సంఘటనలు కూడా ఫోటోలు వీడియోలు తీస్తూ కొందరు వరుసగా సోషల్ మీడియాలో పెడుతూ ఆనందం పొందుతున్నారు. అటు ఫేస్బుక్ తో పాటు అలాగే ఇన్‌స్టాగ్రామ్ అదే విధంగా వాట్సాప్ గ్రూపులలో ఇష్టానుసారంగా ఆలయాలలో ఫోటోలు తీసి పెడుతున్నారు. భక్తుల భద్రత, ఆలయాల పవిత్రను కాపాడేందుకు దేవాలయాల ప్రాంగణంలో సెల్?ఫోన్? వినియోగాన్ని నిషేధించాల్సి ఉండగా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ బాధ్యతను ఆలయ సిబ్బంది కఠినంగా పాటించాలి. కానీ సిబ్బంది ప్రేక్షక పాత్ర వహిస్తూ ఉండడంవల్ల భక్తులు ఆలయంలో సెల్‌ఫోన్‌లు, కెమెరాలు వాడుతున్నారు. తమిళనాడులోని మధురై మీనాక్షి ఆలయం, గురువాయూర్‌లోని శ్రీ కృష్ణాలయంతో పాటు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సెల్‌ఫోన్? వినియోగంపై నిషేధం. కానీ సింహాచలం అప్పన్న దేవాలయంలో మాత్రం సెల్‌ఫోన్‌పై నిషేధంతో పాటు.. ఆలయాల్లో సరైన డ్రెస్ కోడ్‌ను అనుసరించే విధానం లేదు.

### సెల్‌ఫోన్ల నిషేధం అమలు చేయాలి..

సింహాచలం దేవస్థానంలో సెల్ఫోన్లో నిషేధం పూర్తిగా అమలు చేయాలని పలువురు భక్తులు కోరుతున్నారు. కొందరు భక్తులు కావాలని మొబైల్ ఫోన్లను తమతో పాటు ఆలయంలోకి తీసుకుని వెళ్లి అక్కడ ఫోటోలు తీసుకుంటూ ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పెడుతున్నారు. వీడియోలు, ఫోటోలు తీయడం ద్వారా ఆలయాల పవిత్రతకు భంగం కలగకుండా ఉండటం, సెల్ ఫోన్ ల వినియోగం వల్ల కలిగే ఇతర గందరగోళాలను నివారించడం కోసం మొబైల్ ఫోన్ల నిషేధం కచ్చితంగా నిషేదించాల్సి ఉంది. ఆలయాల పవిత్రత, స్వచ్ఛతను పరిరక్షించేందుకు సెల్‌ఫోన్‌లపై నిషేధం విధించాలని భక్తులు స్పష్టం చేస్తున్నారు.

### ఆలయ ప్రార్థనల నుండి మరలుతున్న భక్తుల దృష్టి..

ఆలయాలలో సెల్ ఫోన్లను ఉపయోగించడం వల్ల, భక్తులు తమ మొబైల్ ఫోన్లతో ఆడుకోవడం, వీడియోలు చూడటం, లేదా ఇతర సాంకేతిక పరికరాలను ఉపయోగించడం ద్వారా వారి దృష్టి ఆలయ ప్రార్థనల నుండి మరలిపోతుందని కొందరు అంటున్నారు. ఆలయాల పవిత్రతను కాపాడటం అందరి బాధ్యతగా చెబుతున్నారు. ఆలయాలు పవిత్రమైన ప్రదేశాలుగా భావిస్తారు. సెల్ ఫోన్లను ఉపయోగించడం వల్ల, ఆలయాల పవిత్రతకు భంగం కలగవచ్చు. భక్తులు సెల్ ఫోన్లతో వీడియోలు, ఫోటోలు తీయడం ద్వారా ఆలయాల పవిత్రతకు భంగం కలిగించవచ్చని కొందరు భావిస్తున్నారు.

### గందరగోళాన్ని నివారించడం కోసం..

ఆలయాలలో సెల్ ఫోన్లు పూర్తిగా నిషేధం అమలు చేస్తే అక్కడ గందరగోళం పరిస్థితి లేకుండా చేయవచ్చని కొందరు భక్తులు చెబుతున్నారు. ఆలయాలలో సెల్ ఫోన్లను ఉపయోగించడం వల్ల, భక్తులు ఒకరితో ఒకరు మాట్లాడటం, ఫోన్ కాల్స్ చేయడం ద్వారా గందరగోళాలు ఏర్పడవచ్చు. ఈ గందరగోళాలు ఆలయాలలో ప్రశాంతతను కోల్పోయేలా చేస్తాయని అంటున్నారు. ఆలయాలు టూరిస్టులు సరదాగా గడిపే కేంద్రాలు కాదు.ఆలయాలలో ఆధ్యాత్మికత పరిడవిల్లుతుంది. అక్కడ మరి ఎటువంటి ఆలోచనకు తావు ఉండదు. మనసంతా దైవం వైపే దృష్టి మరల్చి ఉంటుంది. కానీ కొందరు పని కట్టుకొని మరి సింహాచలం ఆలయంలోకి ఫోన్లను తీసుకొచ్చి ఇష్టానుసారంగా ఫోటోలు తీసుకుని సోషల్ మీడియాలో పెట్టడం అలవాటుగా మారింది. అటువంటి వారిపై ఆలయ సిబ్బంది కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

### వీఐపీ,వీవీఐపి, అధికారులు,నేతలకు నిబంధనలు వర్తించవు.!!.

సెల్ ఫోన్ల నిషేధం అమలు అనేది కేవలం క్యూలైన్ లో సామాన్య భక్తులకు మాత్రమే వర్తిస్తుందని పలువురు అంటున్నారు. నిజానికి ఆలయ సమీపంలో ఉన్న సెల్ ఫోన్ కౌంటర్ లో ఫోన్లు డిపాజిట్ చేసి స్వామి దర్శనంకి వెళ్ళాలి. ఇది అధికారులు పెట్టిన నిబంధనలు. ఒక సింహచలమే కాదు దేశవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో సెల్ ఫోన్లు నిషేధం అమలులో ఉంది. కానీ పవిత్రమైన సింహాచలంలో మాత్రం వీఐపీ,వీవీఐపి, అధికారులు,నేతలు, చోట నేతలకు మాత్రము ఈ నిబంధనలు వర్తించడం లేదు. దర్జాగా సెల్ ఫోన్లు,కెమెరాలు పట్టుకొని వెళ్లడం ఆలయం లోపల ప్రాంగణంలో ఇష్టం వచ్చినట్లు ఫోటోలు ఫోజులు ఇవ్వడం మారిపోయింది. ఇటీవల పవిత్రమైన అంత్రాలయం స్వామి నిజరూపం సెల్ ఫోన్లో రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పెట్టిన దాఖలాలు ఉన్నాయి. వాస్తవానికి స్వామి వారి బద్రత కి ముప్పు ఉంటుందనే అధికారులు సెల్ ఫోన్ అనుమతి ఇవ్వలేదు.

### ప్రోటోకాల్ వివాదం..?

సింహాచలం ఆలయాలలో ఇష్టం వచ్చినట్లు ప్రోటోకాల్ దర్శనాలు ఎక్కువయ్యాయని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. అక్కడ పని చేస్తే చిరు ఉద్యోగి సైతం కూడా తమకు తెలిసిన వారికి అడ్డదారిలో అడ్డగోలుగా దర్శనాలు చేయిస్తూ ఉండటం సర్వసాధారణమై పోయిందని పలువురు ఆరోపిస్తున్నారు.

సామాన్య భక్తులు మాత్రం గంటల తరబడి క్యూ లైన్ లలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుంది. వీఐపీ లంటూ వివిఐపీ లంటూ అధికారులు అంటూ రాజకీయ నేతలు అంటూ వారి చుట్టాలు బంధువులు మిత్రులు పదుల సంఖ్యలో ప్రోటోకాల్ దర్శనాలు చేసుకుంటున్నారు. అది అడ్డగోలుగా. ఆలయ సిబ్బంది కూడా ఇలా అడ్డదారిలో అందర్నీ పంపిస్తూ భక్తుల ఆగ్రహాన్ని చూస్తున్నారు. ఎప్పటినుంచో సింహాచలం దేవస్థానంలో ప్రోటోకాల్ వివాదం కొనసాగుతూనే ఉంది. ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడే పరిస్థితి అయితే కనిపించడం లేదు.

# తొలగిన కోర్టు స్టే

పాటు మరొక ఆరు ప్లాట్ఫార్మ్‌లు అదనంగా వస్తాయని తెలిపారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు జనరల్ మేనేజర్ గా సందీప్ మాథుర్ ను నియమించడం పట్ల భరత్ హర్ష వ్యక్తం చేశారు. ఆయన త్వరలోనే బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. ఇదిలా ఉండగా ప్రధాని మోదీ పిలుపుమేరకు విశాఖలో జరగనున్న అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భరత్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ చిరంజీవి మాట్లాడుతూ ఈనెల 12వ తేదీతో రాష్ట్రంలో రాక్షస పాలన పోయి సంవత్సరం అవుతుందని అన్నారు. విశాఖ రైల్వే జోన్ లో సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రైల్వే జోన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుందని, జోన్ కార్యకలాపాలు ముమ్మరంగా సాగేందుకు నిధులు మంజూరు చేస్తుందని తెలియజేశారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చిరంజీవి వెల్లడించారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి పాల్గొన్నారు.




## పల్లా సింహాచలం మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు



**అచ్చుతాపురం, జూన్ 7, మేజర్‌న్యూస్:** టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి పట్ల ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గారు..వ్యక్తం చేశారు. టీడీపీ కోసం 1989 నుండి విశేషంగా సేవలందించిన పల్లా సింహాచలం గారి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. 1994లో విశాఖపట్నం-2 నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రజలకు అద్భుతమైన సేవలందించారని కొనియాడారు. విశాఖ ప్రజలకు ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివని, ఆయన్ని కోల్పోవడం బాధాకరమని అన్నారు.భగవంతుడు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ... పల్లా శ్రీనివాసరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## లిండ్ స్ట్రాం ఆధ్వర్యంలో మొక్కల పెంపకం




**పరవాడ, జూన్ 7, మేజర్‌న్యూస్:** పచ్చదనంతో కాలుష్యాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకోవచ్చని ఏపిఐఐసి ఐలా సర్వీస్ సొసైటీ చైర్మన్ మోహన్ రావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పరవాడ ఏపీఐఐసీ ఐలా ఆధ్వర్యంలో ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ ఏరియాలో ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటేందుకు ఏర్పాటు చేశారు. వీటిలో భాగంగా ఐలాలో లిండ్ స్ట్రాం పరిశ్రమ యాజమాన్యం సామాజిక బాధ్యతలో భాగంగా ఇండస్ట్రియల్ ఏరియాలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు తమ వంతు సాయంగా ఉచితంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు ముందుకు వచ్చింది. దీంతో పరిశ్రమ యాజమాన్య ప్రతినిధులు ఏపీఐఐసీ ఐలా సర్వీస్ సొసైటీ భాగస్వామ్యంతో ఏపీఐఐసీలో గల పవర్ లైన్స్ ఏరియాలో, మరియు కారిడార్ ఏరియా లోను ఇతర ఖాళీ ప్రదేశాలలోనూ తక్కువ మొత్తంలో ఎదిగే హైబ్రిడ్ పండ్ల మొక్కలను నాటేందుకు శ్రీకారం చుట్టారు.లిండ్ స్ట్రాం ప్రతినిధులు మాట్లాడుతూ తమ సంస్థ మొక్కలు నాటిన దగ్గర నుండి పూర్తిస్థాయిలో ఎదిగే వరకు బాధ్యతలు తీసుకుని ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ ఏరియాలో పచ్చదనాన్ని పెంపొందించడమే లక్ష్యంగా మొక్కలు నాటుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ సర్వీస్ సొసైటీ చైర్మన్ మోహనరావు, కమిషనర్ డి వి శ్రీనుబాబు , మేనేజర్ కేశవరావు ,బిల్ కలెక్టర్ లోవరాజు,లిండ్ స్ట్రాం ప్రతినిధులు టి పవన్ బి.సత్యనారాయణ వి శివ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వాకపల్లిలో పరదేశమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



**దేవరాపల్లి, జూన్ 7, మేజర్‌న్యూస్:** మండలంలోని వాకపల్లి గ్రామంలో శ్రీ పరదేశమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి శంకు స్థాపన కార్యక్రమంగా శనివారం ఘనంగా జరిగింది. వేదపండితులు పాకల కామేశ్వరరావు ఆధ్వర్యంలో అత్యంత నియమ నిష్ఠలతో ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలు, పెద్దలు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామ ప్రజల విరాళాలతో ఆలయ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు నిర్వాహుకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్తలు పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం బూడి



**దేవరాపల్లి, జూన్ 7, మేజర్‌న్యూస్:** మండలంలోని తామరబ్బ వైఎస్సార్సీపీ సీనియర్ నాయుకురాలు కడారి అర్జునమ్మ అనారోగ్యానికి గురికావడంతో ఇటీవల ఆపరేషన్ చేయించుకోని ఇంటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలోనే మాజీ డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు తామరబ్బలోని అర్జునమ్మ ఇంటికి శనివారం చేరుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా అర్జునమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ అర్జునమ్మకు మాజీ డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, స్థానిక సర్పంచ్ టోకురి రామకృష్ణ, ఉప సర్పంచ్ గుమ్మడపు దేవి, గుమ్మడపు మహేష్, వైఎస్సార్సీపీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కడారి రాజు, దాకమర్రి శివాజీ తదితర వైఎస్సార్సీపీ నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆసుపత్రిలో వార్డులు పరిశీలించిన ఎమ్మెల్యే

**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 7, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ హాస్పిటల్ ను పరిశీలించిన మాజీ మంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, హాస్పిటల్లో ఇన్ పేషెంట్లుగా చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి, హాస్పటల్లో వైద్యులు అందిస్తున్న వైద్య సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించే దిశగా వైద్యుల నియామకం జరిగిందని అన్నారు ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పనకు తాను ఇప్పటికే చర్యలు చేపట్టాలని అన్నారు. ఆసుపత్రిలో వైద్య సేవలో అవినీతి లేకుండా తగిన చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఎటువంటి అసౌకర్యం కలిగిన తమకు తెలియజేస్తే వాటిని సరిచేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. ఎన్టీఆర్ వైద్యాలయంలో మరెన్నో సౌకర్యాల కల్పనకు శ్రీకారం చుట్టామని అన్నారు.



## జిల్లా ఆస్పత్రి అభివృద్ధికి చర్యలు తీసుకుందాం

### డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి ,జూన్ 7 ,మేజర్‌న్యూస్:** జిల్లా ఆస్పత్రి అభివృద్ధికి కమిటీ చర్యలు చేపడుతుందని ఆసుపత్రి కో చైర్ పర్సన్ అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు శనివారం ఎన్టీఆర్ ఏరియా జిల్లా ఆసుపత్రి లో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధ్యక్షతన హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో మాజీ మంత్రి, శాసనసభ్యులు మరియు ఆసుపత్రి కో- ఛైర్పర్సన్ కొణతాల రామ కృష్ణ పాల్గొన్నారు,ఈ సందర్భంగా మొదటగా నూతనంగా ఏర్పాటు ఐన హెచ్. డి. సి కమిటీ సభ్యులతో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణ రావు ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సూచనలు చేసారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడు మృతి



**అచ్చుతాపురం, జూన్ 7, మేజర్‌న్యూస్:** మండలంలో గొర్ల ధర్మవరం గ్రామానికి చెందిన అప్పికొండ అప్పారావు 60 గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు వివరాల్లో కి వెళితే ఐఓసీఎల్ కంపెనీలో విధులు ముగించు కొని ద్విచక్ర వాహనంపై మరో వ్యక్తితో కలిసి ఇంటికి వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అప్పారావు అక్కడికక్కడే మృతి చెందారు. వాహనంపై ఉన్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలు మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని జరిగిన ఘటనపై వివరాలు సహకరించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతిభా అవార్డులో శ్రీభవాని విద్యానికేతన్ ప్రభంజనం

### ఆరు ప్రతిభ అవార్డులకు ఏకంగా 5 భవానీ విద్యానికేతన్ విద్యార్థులు సొంతం

**అచ్యుతాపురం, జూన్ 7, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన పదవ తరగతి ప్రతిభ అవార్డులో అచ్యుతాపురం శ్రీ భవాని విద్యానికేతన్ ప్రభంజనం సృష్టించింది. మండలంలో ఆరు అవార్డులు ప్రకటించగా ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు 5 అవార్డులను సొంతం చేసుకున్నారు. అనకాపల్లి జిల్లాలో రికార్డు స్థాయిలో ఒకే పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభా సొంతం చేసుకొని రికార్డ్ సృష్టించారు. పాఠశాలలో చదువుతున్న రెడ్డి ప్రసన్న, కామిరెడ్డి యజ్ఞశ్రీ, లక్కరాజు ధరణి, శివం అశ్రిత, సత్తాడ లోహిత్ కుమార్, నల్లి మేనక పది పరీక్షల్లో 600కి 595 మార్కుల వరకు సాధించి ఇప్పుడు ప్రతిభా అవార్డులు పొందారు. మండలంలో ఐదు ప్రతిభా అవార్డులు మా పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థుల సొంతం చేసుకోవడం ఆనందంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ సంతోష్ కుమార్, వ్యవస్థాపకులు మూర్తి ప్రసాద్ తెలిపారు. గత పదేళ్లుగా పది పరీక్షల్లో భవాని విద్యాలయం సాధిస్తున్న ప్రతిభ ఈ ప్రాంతానికే గర్వకారణం అన్నారు. ప్రతిభా పురస్కారాలు తమ బాధ్యతను మరింత పెంచాలని భవిష్యత్తులోనూ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు యాజమాన్యం మరింత కష్టపడుతుందని హామీ ఇచ్చారు. పాఠశాలపై తల్లిదండ్రుల్లోనూ ఈ ప్రాంత ప్రజల్లోనూ ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి నిరంతరం నూతన విద్యా విధానాలు, బోధనలను ప్రవేశపెడతామన్నారు. ఈ ఏడాది నుంచి సీబీఎస్ఈ గుర్తింపుతో నూతన



సిలబస్ తో విద్యార్థుల భవిష్యత్తు కోసం అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఇంజనీరింగ్ మెడిసిన్ ఐఐటి నీట్ వంటి జాతీయ పోటీ పరీక్షలకు సీబీఎస్ఈ సిలబస్ తప్పనిసరి కావడంతో ఈ దిశగా అనుమతులు పొందామన్నారు. ప్రతిభా పురస్కారాలు సాధించిన విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేసిన అధ్యాపక బృందానికి వారు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. విద్యార్థులుజి ఆర్ ప్రసన్న, కె యోగణ శ్రీ, ఐ ధరణి, ఎస్ ఆశ్రిత, ఎస్ లోహిత్ కుమార్

## కందివలసలో ఘనంగా జానకిరామ ఆలయ ప్రతిష్ట కార్యక్రమం



**పూసపాటిరేగ, జూన్ 7, మేజర్ న్యూస్:** మండలంలోని కందివలస గ్రామంలో శ్రీ కోదండ రామాలయ నిర్మాణం కోసం ప్రతిష్టా కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. వైదిక శాస్త్ర ఆగమ పండితులు శ్రీ నాగరాజ్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు నడుమ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతి పూజతో ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక క్రతువు ప్రత్యేక శాంతి హెూమాలను నిర్వహించారు. పుణ్యా వచనం, మండపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక శిలలను ప్రతిష్ట కార్యక్రమంలో ప్రతిష్టించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ క్రతువు జరుగుతున్నంత జరుగుతున్న సమయంలో జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ భక్తులు నినాదాలతో ప్రతిష్ట కార్యక్రమ ప్రాంతం మార్మోగింది. ప్రతిష్టా కార్యక్రమంలో ఆలయ నిర్మాణం శరవేగంగా పూర్తి కావాలన్నా లక్ష్యంతో పంచామృతాలతో కూడిన అభిషేకాలను కూడా నిర్వహించారు. కాలేయ నిర్మాణానికి భూమి పూజ చేయడంతో పాటు గ్రామస్తులు, భక్తులంతా పూజలను నిర్వహించిన ఇటుకలతో ప్రతిష్ట నిర్వహణలో సమిధులయ్యారు. 70 ఏళ్ల చరిత్ర కలిగిన పాత కోదండ రామాలయం స్థానంలో కొత్త కోదండ రామాలయాన్ని నిర్మించేందుకు పునాదులు వేయడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు తెలిపారు.

## ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**నెల్లిమర్ల, జూన్ 7, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల సీకేఎమ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తాజాగా నిర్వహించిన ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ కళాశాల ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థిని షేక్ షెరున్నీషా అత్యధికంగా 464/470 మార్కులు సాధించి, టాపర్ గా నిలిచింది. అలాగే పల్లా యసన్య 462/470 మార్కులు, సయ్యద్ నఫియా 461/470 మార్కులు సాధించారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ, కార్యాలయ సూపరింటెండెంట్ జోగారావు, అధ్యాపకులు అభినందించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి జూన్ 07: మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం బాడంగి మండలం, గొల్లాది గ్రామానికి చెందిన బంటు వెంకటరమణ కి క్యాన్సర్ వ్యాధి చికిత్స నిమిత్తం 8 లక్షల రూపాయల చెక్కును శనివారం ఎమ్మెల్యే బేబినాయన అందజేశారు.అలాగే బొబ్బిలి పట్టణం, 18వ వార్డు రావువారి వీధికి చెందిన అంపోలు శరత్ కుమార్ ఐదు నెలల చిన్నారి అనారోగ్యానికి గురవ్వడంతో 20 వేలు రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం గౌరవ ఎమ్మెల్యే లిఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) దృష్టికి రావడంతో, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వారికి సాయం అందేలా కృషి చేసి, సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) అందజేశారు.

## నేడు రోబోటిక్ శస్త్ర చికిత్సల అంశంపై అవగాహన సదస్సు



**విజయనగరం టౌన్, జూన్ 7 మేజర్ న్యూస్:** ఆధునిక వైద్యరంగంలో రోబోటిక్ శస్త్ర చికిత్సలు అనే అంశంపై తిరుమల మెడికవర్ ఆసుపత్రి విజయనగరంలో ఈనెల 8న ఆదివారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ కె.తిరుమల ప్రసాద్ వెల్లడించారు. ఈ మేరకు శనివారం తిరుమల మెడికవర్ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సదస్సు ను స్థానిక ఎమ్మెల్యే పుసపాటి అదితి జయలక్ష్మి గజపతి రాజు ప్రారంభిస్తారని తెలిపారు. ఎ.పి.మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి.శ్రీహరిరావు, డాక్టర్ డి.వి.ఎస్.ఎల్. నరసింహం (ఎంఎస్) – డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, డాక్టర్ జి. భాస్కర్ రావు చైర్మన్, జీఎస్ఎల్ గ్రూప్ ఆఫ్ ఇన్ స్టిట్యూషన్స్, డాక్టర్ కె. పద్మ లీలా ప్రిన్సిపాల్, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, డాక్టర్ ఎస్. అప్పల నాయుడు, జిజిహెచ్ సూపరింటెండెంట్, డాక్టర్ వి.ఎస్. ప్రసాద్, డాక్టర్ జె.సి. నాయుడు, డాక్టర్ వీ. గోవర్ధన్ రెడ్డి– చైర్మన్, ఏపీఏఎస్ఐ, డా.ఫణి మహేష్ రెడ్డి సెక్రటరీ, ఏపీఏఎస్ఐ,, డాక్టర్ శ్రీకాంత్ , డాక్టర్ మగన్ మెహ్రోత్రా, డాక్టర్ లీనా మెహ్రోత్రా హాజరవుతారని చెప్పారు. రోబోటిక్ సర్జరీ అనేది ఆధునిక శస్త్రచికిత్సా విధానమని, ఇందులో అధిక ఖచ్చితత్వం, నియంత్రణ, సౌకర్యం కలుగుతుందని వివరించారు. ఈ విధానంలో కంప్యూటర్ కంట్రోల్ ద్వారా రోబోటిక్ హ్యాండ్స్ను నియంత్రించి, శస్త్రచికిత్సా పరికరాలను ఉపయోగిస్తారని, దీనివల్ల తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం, రోగులు త్వరగా కోలుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. వైద్య నిపుణులు, విద్యార్థులు, మరియు ప్రజానికం ఈ సదస్సు కు హాజరై ప్రయోజనాలను తెలుసుకోవాలని డాక్టర్ తిరుమల ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఆసుపత్రి సెంటర్ హెడ్ ఎన్.మల్లిఖార్జునరెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.అఖిల్ పాల్గొన్నారు.




## ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దేందుకు నూతన రహదారి ఏర్పాటుకు శ్రీకారం

### సొంత నిధులు రూ.25 లక్షలు వెచ్చించిన 'కోట్ల'





**పూసపాటిరేగ, జూన్ 7, మేజర్ న్యూస్:** రహదారుల మణిహారంగా రూపుదిద్దుకుంటున్న కొవ్వాడకు మరో రహదారి ఏర్పాటు కు తన సొంత నిధులను వెచ్చించి గ్రావెల్ రహదారిని నిర్మించేందుకు కోట్ల రఘు పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. కొవ్వాడ అగ్రహారం ప్రధాన కేంద్రంగా పలు గ్రామాలను హైవే లను కలుపుతూ రహదారులను నిర్మించిన జనసేన నాయకుడు సర్పంచు కోట్ల రఘు తాజాగా ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతున్న గోవిందపురం, చింతపల్లి బీచ్ రోడ్డు కు అనుసంధానిస్తూ కొవ్వాడ స్వయంభు శివాలయానికి కిలోమీటర్ నర మేర ఉన్న గ గ్రావెల్ రహదారిని ఐదు అడుగుల ఎత్తులో నిర్మించేందుకు రఘు పనులు చేపట్టేందుకు సన్నద్ధమయ్యారు. ఇందుకుగాను రూ.25 లక్షలు వ్యయం అయినప్పటికీ ఆ నిధులన్నీ తానే భరించేందుకు సిద్ధపడుతూ 40 అడుగుల వెడల్పైన రహదారి నిర్మాణానికి పనులు ప్రారంభించారు. చింతపల్లి బీచ్ రోడ్డు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందడంతో అదే ప్రాంతంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన షిరిడి సాయి ఆలయం తో పాటు శ్రీకృష్ణ రాధాలైన ముక్తితం ప్రాంతం కూడా ఉండడంతో ఆ ప్రాంతాన్ని అనుసంధానిస్తూ కొవ్వాడలో ఉన్న స్వయంభు శివాలయానికి ఈ రహదారి నిర్మాణం చేయడం వలన శివాలయం మరింత అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని రఘు వ్యక్తం చేశారు. అంతేకాకుండా పారిశ్రామిక ప్రాంతంగా విరాజిల్లుతున్న ఈ ప్రాంతాల్లో పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఈ భారీ గ్రావెల్ రహదారి మరింత ఉపయోగకరంగా ఉంటుందని ఈ ప్రాంతానికి చెందిన వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా చింతపల్లి బీచ్ కి వెళ్లే పర్యాటకలు కూడా ఈ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన గ్రావెల్ రహదారి ద్వారా జాతీయ రహదారికి వెళ్లే మార్గంగా ఉపయోగపడుతుందని పర్యాటకలు కూడా తన సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే స్వయంభు వెలసిన కొవ్వాడ శివార్యాని కూడా భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని పలువురు భక్తులు తమ మనోభావాలను వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ రహదారి అనుసంధానం చేయడం వలన అన్ని వర్గాల వారికి ఉపయోగకరంగా ఉంటుందని సొంత నిధులతో కోట్ల రఘు తన సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడం హర్షించదగ్గ విషయమని పలువురు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఉద్యోగాలిప్పిస్తామంటూ రూ.50 లక్షలు వసూలు



**విజయనగరం క్రైమ్, జూన్ 7, మేజర్ న్యూస్ :** మీరెప్పుడైనా రాష్ట్ర సచివాలయంలో అడుగుపెట్టారా..? పోనీ అక్కడ ఉద్యోగం వస్తే వద్దంటారా..? ఈ ఆశలన్నీ కల్పించి ఉద్యోగాలకై ఎదురు చూస్తున్న పలువురికి ఫోన్ స్టేటస్ ద్వారా ఆశ కల్పించి ఒకటి కాదు రెండు పదికాదు ఇరవై కాదు....ఏకంగా యాభై లక్షలు వసూలు చేసిన ముఠాను విజయనగరం వన్ టౌన్ సీఐ శ్రీనివాస్,ఎస్ఐ ప్రసన్న కుమార్ లు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి విజయనగరం డీఎస్పీ శ్రీనివాస్ ,వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాలను వెల్లడించారు. విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం ధర్మవరం కు చెందిన వినోద్ పిర్యాదు మేరకు తీగలాగిన వన్ టౌన్ పోలీసులు మొత్తం డొంకనే పట్టుకున్నారు. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, జంగారెడ్డి గూడెం, విజయనగరం జిల్లాల నుంచీ ఉద్యోగాలకై ఎదురు చూస్తున్న ఆరుగురి నుంచీ ఒక్కొక్కరి నుంచీ అయిదు నుంచీ ఎనిమిది లక్షల వరకు డబ్బులు వసూలు చేసారా గ్యాంగ్. ఫేక్ కంపెనీ అపాయింట్ మెంట్ లెటర్లు, ఐడీ కార్డులు ఇప్పించారు. అలాగే రాష్ట్ర సచివాలయం వెలగపూడికి తీసుకెళ్లిన ఆ గ్యాంగ్ లో ముఖ్యమైన వ్యక్తి సుజిత్ తనకు అందరూ పరిచయమే నంటూ అక్కడే వారం రోజుల ఉంచి భోజనాలు పెట్టించి మరీ కంపెనీ ఆపాయింట్ మెంట్ లెటర్స్ ఇప్పించడంతో ఇక ఉద్యోగాలు వచ్చేసాయని వాళ్లంతా ధీమాగా ఉన్నారు. తీరా అపాయింట్ మెంట్‌లో ఉన్న అడ్రస్‌ను సంప్రదిస్తే...డబ్బులిచ్చిన వాళ్లని వెక్కిరడచంతో లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. ఈ మేరకు ముఠాలో విజయనగరంకు చెందిన మహేష్, జంగారెడ్డి గూడెం కు చెందిన రుబీన్, ఏలూరుకుచెందిన జాన్, యాకుబ్ లను అరెస్ట్ చేసామని డీఎస్సీ శ్రీనివాస్ చెప్పారు. ప్రధాన నిందితుడువిజయనగరం ప్రదీప్ నగర్ కు చెందిన సుజీత్ ప్రస్తుతం హాస్పటల్ లో చికిత్స పొందుతున్నాడన్నారు.




## ఆరోగ్యకరమైన సమాజానికి "యోగా" అవసరం



**గార, జూన్ 7, మేజర్‌న్యూస్:** ఆరోగ్యకరమైన సమాజానికి "యోగా" అవసరమని శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. చారిత్రిక ప్రదేశాలలో ఒకటైన గార మండలం, శాలిహుండంలోగల బౌద్ధ స్మారక ప్రదేశములో నెలరోజుల యోగాంధ్ర వేడుకలలో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజరాపు. రామ్మోహన్ నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి యోగాంధ్రాలో పాల్గొన్న శాసనసభ్యులు గొండు.శంకర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెల రోజుల పాటు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ శ్రీకాకుళంలో యోగాంధ్రను పండగలా నిర్వహిస్తున్నామని, జూన్ 21న విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారన్నారు. ఆరోగ్యకరమైన, ఆనందకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు యోగా చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారని, మన శరీరం, మనసును ఆధీనంలో ఉంచుకునేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యోగాను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కేంద్ర మంత్రి కిజరాపు.రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు.అచ్చంనాయుడు, జిల్లా కలెక్టర్ తోపాటు, అధికారులు చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు, మంత్రి నారా. లోకేష్ , ఉప ముఖ్యమంత్రి కొణిదెల .పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి .రామ్మోహన్ నాయుదుల పై అపారమైన నమ్మకంతో, దేశ ప్రధాని నరేంద్ర మోడీ, యోగాంధ్ర వేడుకను విశాఖపట్టణములో నిర్వహిస్తున్నారన్నారు. భారతీయ జీవన విధానంలో యోగా భాగమైందని, యోగాతో ఒత్తిడిని జయించి, శారీరక, మానసిక ఆరోగ్యం సొంతమౌతుందని,బలం,వశ్యత,సమతుల్యతను ఇస్తుందని, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు. అన్ని విభాగాల జిల్లా అధికారులు,అనధికారబృందం, స్థానిక ప్రజలు, యోగ శిక్షకులు, యోగ సాధకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యూ వెబ్ అప్లికేషన్ ఆవిష్కరించిన కేంద్ర మంత్రి

### - ఎగ్జామ్ ఆర్గ్ అనే న్యూ వెబ్ అప్లికేషన్ రూపొందించిన బమ్మిడియువకుడు

### - నిరుద్యోగ యువత కోసం కంపెనీలతో అనుసంధానం



**కొత్తూరు, జూన్ 7, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం బమ్మిడి గ్రామానికి చెందిన గండెం అశోక్ అనే యువకుడు రూపొందించిన ఐ ఎగ్జామ్ ఆర్గ్ అనే న్యూ వెబ్ అప్లికేషన్ ను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం ఆవిష్కరించారు.మండల పరిషత్ నేత దేశం నాయకులు యల్ తులసీ వర ప్రసాదరావు గండెం అశోక్ రూపొందించిన వెబ్ అప్లికేషన్ గూర్చి వివరించారు. దీనిని మీ చేతుల మీదుగా ఆవిష్కరించాలని కోరగా ఆయన బమ్మిడి యువకుడు రూపొందించిన ఐ ఎగ్జామ్ ఆర్గ్ అప్లికేషన్ ను ఆవిష్కరించారు.ఈ న్యూ అప్లికేషన్ నిరుద్యోగ యువత కోసం కంపెనీలతో అనుసంధానం చేసి రూపొందించడం జరిగిందని గండెం అశోక్ కేంద్ర మంత్రికి వివరించారు.కంపెనీలు నేరుగా ఎగ్జామ్ నిర్వహించకుండా ఈ అప్లికేషన్ ఎగ్జామ్ నిర్వహించి డైరక్ట్ గా కంపెనీల్లో ఉద్యోగాలు కల్పిస్తుందని కేంద్రమంత్రికి అశోక్ వివరించారు. నిరుద్యోగ యువత కోసం ఇటువంటి వెబ్ అప్లికేషన్ రూపొందించిన వారు మన జిల్లా వారు కావడం ఎంతో గర్వంగా ఉందని మంత్రి అన్నారు. ఈ వెబ్ అప్లికేషన్ రూపొందించిన శ్రీకాకుళం జిల్లా వాసి గండెం అశోక్ కు సహకరించిన అతని స్నేహితులు రాజారెడ్డి,కోటి, హర్ష ,తదితరులను కేంద్ర మంత్రి అభినందించారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, జూన్ 7, మేజర్‌న్యూస్:** శనివారం బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, త్యాగం, కరుణకు బక్రీద్ పండుగ ప్రతిరూపమని ఆయన పేర్కొన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు వెరవకుండా, దేవుడిపై విశ్వాసాన్ని ఉంచి సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండగ మానవాళికి ఇస్తోందని అన్నారు. తమకు కలిగిన దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని బక్రీద్ పండగ తెలుపుతుందన్నారు.'ఈద్ ముబారక్' త్యాగ బుద్ధిని, నిజమైన భక్తిప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవకృపకు పాత్రులు అవుతారు అనే సూక్తిని బక్రీద్ మనకు తెలియజేస్తుందని పేర్కొన్నారు.


## సబ్సిడీపై పశువుల దాణా పంపిణీ




**కోటబొమ్మాళి, జూన్ 7, మేజర్‌న్యూస్:** మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి సబ్సిడీ పై పశువుల దాణాను శనివారం మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరి వర ప్రసాద్ ఆధ్వర్యంలో నిమ్మాడ సర్పంచ్ కింజరాపు సురేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా హరి వర ప్రసాద్ మాట్లాడుతూ పాడి రైతులకోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే రూ.1110లు విలువ చేసే 50 కిలోల దాణా బస్తా, లబ్ధిదారులకు ప్రభుత్వం 50శాతం సబ్సిడీపై రూ.555లకే అందిస్తున్నామన్నారు. మండలములో మొదటి విడతగా 153 బస్తాలు అనగా 7650 కేజీలు దాణా పంపిణీ జరిగిందని, ఇంకా 2 విడతలలో 15300 కేజీల దాణా రావలసి ఉందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడిపశువుల యజమానులు, రైతులు పాల్గొన్నారు.

## ఈ 7 నుంచి 10 వరకు ఏపీసేవా పోర్టల్ సేవలకు అంతరాయం

**కోటబొమ్మాళి, జూన్ 7, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ, వార్డు సచివాలయ శాఖ నిర్వహిస్తున్న ఏపీసేవా పోర్టల్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను శనివారం నుంచి ఈనెల 7 నుండి 10వ తేదీవరకు అంతరాయం కలుగుతుందని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. ఫణీంద్రకుమార్ తెలిపారు. ఏపీ సేవా పోర్టల్‌ను ఏపీ డేటా సెంటర్‌కి మైగ్రేషన్ చేపడుతున్నందున ఈ నాలుగు రోజులు అంతరాయం కలుగుతుందన్నారు. దీనిలో భాగంగా ఆదాయధ్రువీకరణ పత్రం, భూమి మ్యూటేషన్లు, రేషన్‌కారులు, ఇళ్ల స్థల పట్టాలు తదితర సేవలను ఈనెల 10వ తేదీవరకు అందించటం జరగదని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన సూచించారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### - కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

### - ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



**కోటబొమ్మాళి, జూన్ 7, మేజర్‌న్యూస్:** మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ కుటుంబాలకు ఆర్థికంగా తోడు ఉండేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని కేంద్ర విమానాయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఆయన శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ( టైలరింగ్) కార్యక్రమంను కోటబొమ్మాళి సాయిరాం మందిరంలలో ప్రారంభించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్, మాజీ అధ్యక్షులు కింజరాపు. హరివర ప్రసాదరావు, రాష్ట్ర కళింగ వైశ్య అధ్యక్షులు బోయిన. గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షులు బోయిన. రమేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కర్రి అప్పారావు, తర్ర రామకృష్ణ, పూజారి శైలజ, పొలిటికల్ పిఏ లాడి.శ్రీనివాస రావు, సాయి మందిరం డి వో.టి సభ్యులు అనాధ గుప్త, నీలకంఠేశ్వరరావు, నాగేశ్వరరావు , లాడి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల ఆక్రమణలపై కదిలిన యంత్రాంగం

### - పేటలోని చెరువులను పరిశీలించిన ఆర్డీవో



**నరసన్నపేట, జూన్ 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని చెరువుల ఆక్రమణల పై కదిలిన రెవెన్యూ యంత్రాంగం. శనివారం ఉదయం శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష పట్టణంలోని పలు చెరువులను పరిశీలించారు. స్థానికంగా ఉన్న ఆక్రమణలు గుర్తించి నివేదిక సిద్ధం చేశారు. రెవెన్యూ రికార్డుల ప్రకారము చెరువుల విస్తీర్ణము, ప్రస్తుతం ఉన్న చెరువుల స్థితితో పోల్చి పెద్ద స్థాయిలో ఆక్రమణలు జరిగినట్టు గుర్తించారు. భవిష్యత్ తరాల కోసం ఆనాటి రాజులు, పూర్వీకులు చెరువులను త్రవ్వించి ప్రజా అవసరాల కోసం వాటిని వినియోగించారు. నేడు వ్యక్తిగత స్వార్థాలు పెరిగి చెరువులను, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకోవడం పరిపాటిగా మారింది. దీనికి రాజకీయ నాయకులు, అధికారులు సహకరించడంతో గత కొన్నేళ్ల నుండి భారీ స్థాయిలో చెరువుల ఆక్రమణ కొనసాగాయి. ఒకప్పటి రాజుల చెరువు నేడు కనుమరుగయ్యే స్థాయికి వచ్చింది. మురికి కూపంలా మారింది, చెరువు చుట్టూరా భారీ స్థాయిలో వందల సంఖ్యలో ఆక్రమణలు ఉన్నాయి. రాతికర్ర చెరువు, జలగల చెరువు, గొరువాని చెరువు, నరసన్న చెరువు ప్రాంతాలలో ఆక్రమణలు గతంలో జరిగాయి ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ప్రకృతి ప్రేమికులు, చెరువుల పరిరక్షణ సమితి సభ్యులు కొంతమంది కోర్టులకు వెళ్లడంతో న్యాయస్థానాల ఆదేశాలతో అధికారులు చెరువుల బాట పట్టారు. ఇప్పటికైనా ఆక్రమణలు గుర్తించి వాటి తొలగింపు చర్యలు చేపడితే ఆనాటి పెద్దల ఆశయాలకు, ఆలోచనలకు తుదిరూపం కల్పించి భావి సమాజానికి చెరువులను అందించేందుకు కృషి చేయాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ :ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** బక్రీద్ సందర్భంగా వన్ టౌన్, పేరిరోడ్ లో ఈద్గా లో ముస్లిం సోదరులతో కలసి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రార్థనల అనంతరం ముస్లిం కుటుంబ సభ్యులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా నిలిచిన పండుగ బక్రీద్ అని, అల్లాహ్ ఆదేశాన్ని పాటించిన ప్రవక్త ఇబ్రహీం త్యాగం గుర్తుచేస్తుందనీ అన్నారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ ఫలాలు ద్వారా లబ్ది చేకూరే కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ డాక్టర్ మహమ్మద్ సాదిక్, పెద్దలు లడ్డు బాయ్ ,హీరా, హనీఫ్ తో పాటు జనసేన వార్డ్ అధ్యక్షులు చిన్న, బీజేపీ వార్డ్ అధ్యక్షులు రాజు , అధిక సంఖ్యలో ముస్లిం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వీసీబీ నికర లాభం రూ.71.77 కోట్లు

**- 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక లావాదేవీల లక్ష్యం రూ.8600 కోట్లు - ఈ ఏడాది మరో 5 కొత్త బ్రాంచ్‌లు - వీసీబీ ఛైర్మన్ చలసాని రాఘవేంద్రరావు**




**విశాఖపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ (వీసీబీ) ఈ ఏడాది మార్చి 31 నాటికి రూ.71.77 కోట్లు నికర లాభం కలిగి ఉందని వీసీబీ ఛైర్మన్ చలసాని రాఘవేంద్రరావు పేర్కొన్నారు. శనివారం ఉదయం ద్వారకానగర్‌లో గల బ్యాంకు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 55 బ్రాంచిలు గల తమ బ్యాంకు పరిధిలో 1,11,593 మంది సభ్యులున్నట్లు రాఘవేంద్రరావు వివరించారు. వీసీబీలో షేరు ధనం రూ.389.55 కోట్లు కాగా, డిపాజిట్లుగా రూ.4354.73 కోట్లు ఉన్నాయన్నారు. కాగా రూ.3436.47 కోట్లు రుణాలు అందించినట్టు తెలిపారు. ఇందులో 95 శాతం కోటి రూపాయల కంటే తక్కువ మొత్తం అందజేశామని పేర్కొన్నారు. సామాన్యులకు ప్రాధాన్యమిస్తూ లక్షా 30 వేల మంది రుణగ్రహీతలకు వారి అవసరాలకు తగినట్లుగా సేవలందిస్తూ వివిధ వర్గాల మన్ననలు వీసీబీ పొందుతున్నట్టు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి దాదాపు 7800 కోట్లకు ఆర్థిక లావాదేవీలు చేరుకున్నాయన్నారు. **రూ.8,600 కోట్ల ఆర్థిక లావాదేవీలు లక్ష్యం:**2025-26 ఆర్థిక సంవత్సరాంతానికి రూ.8600 కోట్లకు ఆర్థిక లావాదేవీలు చేర్చడం లక్ష్యం కాగా ఈ ఏడాది మరో 5 బ్రాంచిలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది చివరకు నూజివీడు, తెనాలి, అమలాపురం, హైదరాబాద్, విశాఖపట్నంలలో కొత్తగా ఐదు బ్రాంచిలను ప్రారంభించుకుని బ్రాంచిల సంఖ్య 60కి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు రాఘవేంద్రరావు వివరించారు. భవిష్యత్‌లో నంద్యాల, అన్నమయ్య, సత్యసాయి, ఖమ్మం, నల్గొండ, వరంగల్ ప్రాంతాల్లో తమ బ్యాంకు సేవలను విస్తరించాలని భావిస్తున్నామని అన్నారు. నాన్ షెడ్యూల్డ్ హోదాలో ఉన్న తమ బ్యాంకుకు షెడ్యూల్డ్ హోదా కల్పించేందుకు వీలుగా ఆర్‌బీఐకి ప్రతిపాదనలు పంపనున్నట్టు చెప్పారు. షెడ్యూల్డ్ హోదా ఉన్న బ్యాంకులతో పోల్చుకున్నా తమ బ్యాంకు అత్యధిక బ్యాంకుల కంటే అనేక అంశాల్లో మెరుగైన పనితీరును కనబరుస్తుందని రాఘవేంద్రరావు వివరించారు. తమ బ్యాంకు చోడవరంలో స్థలాన్ని కొనుగోలు చేసి కొత్తగా బ్రాంచిని ప్రారంభించిందన్నారు. గాజువాకలో బ్రాంచికు సొంత భవనాన్ని నిర్మించేందుకు వీలుగా కొనుగోలు చేసిన స్థలంలో నిర్మాణం ప్రారంభమైందన్నారు. గోపాలపట్నంలో కూడా 900 గజాల స్థలాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, త్వరలో నిర్మాణం ప్రారంభమవుతుందన్నారు. అమరావతి రాజధాని దృష్ట్యా విజయవాడ కేంద్రంగా కూడా బ్రాంచిలను ఏర్పాటు చేసేందుకు భవనాలను నిర్మించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నామన్నారు. ఆదివారం మద్దిలపాలెం కాకతీయ కన్వెన్షన్ హాలులో జరగనున్న 110వ మహాజన సభలో డివిడెండ్‌ను ప్రకటించనున్నట్టు రాఘవేంద్రరావు తెలిపారు.

## డాక్టర్ జహీర్ అహ్మద్ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**విశాఖపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** వన్ టౌన్ ఈద్గాలో జరిగిన బక్రీద్ పండగ కార్యక్రమంలో ఒక ఆసక్తికరమైన సన్నివేశం చోటు చేసుకుంది.. విశాఖ జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, వైయస్సార్ సిపి నాయకులు డాక్టర్ జహీర్ అహ్మద్ ఒకరికొకరు ఆలింగనం చేస్తున్నారు. శనివారం ఉదయం బక్రీద్ ప్రార్థనలకు హాజరైన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ కు వైసిపి నేత డాక్టర్ జహీర్ అహ్మద్ తారసపడ్డారు. దీంతో ఒకరికొకరు పలకరించుకున్నారు. జహీర్ అహ్మద్ కు వంశీకృష్ణ ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. కాగా రాజకీయాలకతీతంగా హిందూ ముస్లిం భాయి భాయి.. అంటూ మతసామరస్యాన్ని ఈ సన్నివేశం చాటి చెప్పిందని పలువురు వ్యాఖ్యానించారు.

## కేజీహెచ్ లో పోలీస్ అవుట్ పోస్ట్

**రోగుల నిరీక్షణ కు షెడ్లు ఏర్పాటు**



**విశాఖపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** కేజీహెచ్ లో మార్చురీ వద్ద పోలీస్ అవుట్‌పోస్ట్ తోపాటు వార్డుల్లో రోగుల నిరీక్షణ షెడ్లను దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రాత బాగ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కేజీహెచ్ లో మెరుగైన సదుపాయాలు కల్పనకు నిరంతర కృషి చేస్తున్నానని , ప్రణాళిక ప్రకారం మరిన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటినుంచి కేజీహెచ్ ను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో స్థానిక వైద్య సిబ్బంది కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. కేజీహెచ్ లో వైద్య సిబ్బందికి , రోగులకు, రోగుల కుటుంబ సభ్యులకు నిరంతరం మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కేజీహెచ్ సూపర్టెండెంట్ శివానంద, పలు వైద్య విభాగాల అధిపతులు పాల్గొన్నారు..

## ఘనంగా పోర్టు వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం



**విశాఖపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** పోర్టు వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో నిర్వహిస్తున్న స్వామివారి ఉత్సవాలలో భాగంగా శనివారం స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. కళ్యాణం ఉత్సవంలో భాగంగా ప్రత్యేక కళ్యాణ వేదికపై స్వామివారి కళ్యాణాన్ని భక్తులు వీక్షిస్తుండగా ఆలయ వేద పండితులు కళ్యాణాన్ని శాస్త్రోత్తముగా జరిపారు. కళ్యాణ ఘట్టంలో భాగంగా ముందుగా దేవతామూర్తులను ఆహ్వానించారు. అనంతరం కన్యాదానం ,మాంగల్య ధారణ, తలంబ్రాలు కార్యక్రమాలను జరిపారు. కళ్యాణం అనంతరం స్వామివారి ముత్యాల తలంబ్రాలను ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఈవో శ్రీనివాసరావు అన్ని ఏర్పాట్లు చేశారు.

## మాజీ ఎమ్మెల్యే పల్లా సేవలు మరువలేనివి

**- మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శ్రీనివాస్ దంపతులు**



**ఆరిలోవ, జూన్ 7, మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం సేవలు మరువలేనివని మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శ్రీనివాస్ దంపతులు పేర్కొన్నారు. జిల్లా యాదవ సంఘ అధ్యక్షులుగా పని చేసిన పల్లా సింహాచలం చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. శనివారం కన్నుమూసిన పల్లా సింహాచలం పార్థీవదేహాన్ని గోలగాని దంపతులు సీతంపేటలోని ఆయన స్వగృహంలో సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. పల్లా కుమారుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును ఓదార్చారు. ఆ కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు.

## మొతికి రామారావు సేవలు ఎనలేనివి



**గాజువాక, జూన్ 7, మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్ట్ పార్టీ సభ్యుడు , గాజువాక మార్కెట్ చిల్లర వర్తకుల సంఘం అధ్యక్షులు మోతికి రామారావు సేవలు ఎనలేనివని వక్తలు కొనియాడారు. స్వర్గీయ రామారావు సంస్మరణ కార్యక్రమం శనివారం గాజువాక లో జరిగింది. రామారావు చిత్ర పటానికి సిపిఐ నాయకులు, వర్తక సంఘం ప్రతినిధులు , విశాఖ కో.ఆపరేటివ్ బ్యాంక్ ఉద్యోగులు , సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ రామారావు సిపిఐ సభ్యునిగా పనిచేస్తూనే , గాజువాక మార్కెట్ చిల్లర వర్తకుల సంక్షేమం కోసం కృషి చేశారని కొనియాడారు. ఆయనను స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి. ఆనంద్ , కె. అచ్యుత రావు ,పి. దుర్గా రావు ,గడ్డయ్య ,వర్తక సంఘం ప్రతినిధులు పప్పు అప్పా రావు , దొడ్డి మల్లేశ్వర రావు , కర్రి వేంకటేశ్వర రావు, కో. ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు , రామారావు కుమారుడు ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

## యోగాంధ్ర - 2025 లో పాల్గొన్న ఎమ్మెల్యే




**అక్కయ్యపాలెం, మే 7, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలోని గాదిరాజు ప్యాలెస్‌లో ఏ యు ఎం ఫ్రీ యోగా సెంటర్ వారు నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొన్నాను. యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవిత భాగంగా చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం వ్యాయామం కాదు ‚ మన శరీర ఆరోగ్యాన్ని, మనస్సుకు ప్రశాంతతను అందించే పరిపూర్ణ సాధన అని తెలియజేశాను. రానున్న యోగా దినోత్సవానికి ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ విచ్చేస్తున్న సందర్భంగా అందరూ ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని కోరాను.

## పల్లా సింహాచలం భౌతికకాయానికి నివాళులర్పించిన వీఎంఆర్డీఏ చైర్మన్



**విశాఖపట్నం, జూన్ 7, మేజర్ న్యూస్:** టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తండ్రి మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి చెందటంతో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సీతంపేట లోని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నివాసానికి వెళ్లి పల్లా సింహాచలం పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ పల్లా సింహాచలం మృతి పార్టీకి తీరని లోటు అని, సమాజంలో ఉన్నత విలువలు కలిగిన వ్యక్తిని కోల్పోయామని అన్నారు. కార్మిక సంఘ నేతగా, ఎమ్మెల్యేగా, వుడా బోర్డు సభ్యునిగా పల్లా సింహాచలం విశాఖకు చేసిన కృషి ఎనలేనిది అని అన్నారు.

## నిద్రిస్తున్న వ్యక్తిపై నల్ల పిక్కల పోగు పడి
# అనుమానాస్పద స్థితిలో మృతి



**విశాఖపట్నం క్రైమ్, మేజర్ న్యూస్:** నల్ల పిక్కల పోగుపై నిద్రిస్తున్న వ్యక్తిపై నల్ల పిక్కల లోడ్ వేయడంతో ఒక వ్యక్తి మృతి చెందాడు. ఈ కేసు కు సంబంధించి పెందుర్తి పోలీసులు చెప్పిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. విజయనగరం జిల్లా, తెర్లాం మండలం, నందబలకా గ్రామానికి చెందిన పక్కి గంగమ్మ (55) ఈనెల నాల్గవ తేదీ రాత్రి 11:00 గంటల నుండి తన భర్త పక్కి సూరన్న దొర (57) కనిపించట్లేదంటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత నెలలో తన సొంత ఊరివారితో కలిసి, విశాఖపట్నం జిల్లా, పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముదపాక జగనన్న కాలనీ లో జరుగుతున్న హౌసింగ్ నిర్మాణ పనుల కోసం తన భర్త వచ్చినట్టు ఆమె ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈనెల 5వ తేదీన అక్కడ పనిచేస్తున్న మేస్త్రి ఆమెకు ఫోన్ చేసి, ఆమె భర్త కనిపించడం లేదని సమాచారం ఇవ్వడంతో ఆమె పెందుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే శనివారం సుమారు ఉదయం 8 గంటల సమయంలో మేస్త్రి మళ్ళీ ఫోన్ చేసి, "మీ భర్త నల్ల పిక్కల పోగు కింద పడి ఉన్నాడు" అంటూ అత్యవసరంగా రావాలని తెలిపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే ఆమె సొంత గ్రామస్తులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా, నల్లపిక్కల పోగు క్రింద ఆమె భర్త పడి ఉండడం గమనించినట్లు తెలిపారు. అనుమానిత స్థితుల్లో మృతుడు నల్ల పిక్కల పోగు పై పడుకొని నిద్రిస్తూ ఉండగా, అర్ధరాత్రి సమయంలో నల్లపిక్కలు లోడు తీసుకు వచ్చిన లారీ వారు మృతుడిని గమనించకపోవడంతో, నల్లపిక్కల లోడును అతని పైకి అన్లోడ్ చేసిన సందర్భంలో ఇది జరిగి ఉండవచ్చునన్న అనుమానం వ్యక్తం చేయబడింది. లేదా మరేనా ఇతర కారణాలు కూడా ఉండవచ్చునని ఆమె అనుమానం వ్యక్తం చేశారు . ఈ నేపథ్యంలో ఆమె భర్త మరణానికి గల నిజమైన కారణాన్ని గుర్తించి తనకు న్యాయం చేయాలని పక్కి గంగమ్మ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పెందుర్తి పోలీసులు సదరు మృతదేహాన్ని ప్రభుత్వ పోస్ట్‌మార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. శవ పరీక్షా నివేదిక ఆధారంగా మరణ కారణం స్పష్టమయ్యే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. అలాగే సదరు వ్యక్తి మృతికి మరే కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 10న విశాఖలో 'ఫ్యాప్సీ' పురస్కారాలు!
### ముఖ్య అతిథులుగా ప్రముఖుల హాజరు
### ఏపీ ఫ్యాప్సీ అధ్యక్షులు కంకటాల మల్లిక్




**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** విశాఖ వేదికగా ఈ నెల 10న నగరంలోని ఓ హోటల్‌లో 'ఫ్యాప్సీ' (ఫెడరేషన్ ఆఫ్ ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) అవార్డులందజేయనున్నట్టు ఆ సంఘం ఏపీ అధ్యక్షులు కంకటాల మల్లికార్జునరావు తెలియజేశారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'ఫ్యాప్సీ ఎక్సలెన్స్2025' పేరిట నిర్వహించనున్న ఈ అవార్డుల పురస్కారానికి ఏపీ పరిశ్రమల మంత్రి టీజీ భరత్‌తో పాటు పలువురు పారిశ్రామిక వేత్తలు, మరికొంతమంది ప్రముఖులు హాజరు కానున్నట్టు నిర్వాహకులు తెలిపారు. 11 రంగాల్లో ప్రముఖ పరిశ్రమలకు జ్యూరీ అవార్డులు ఎంపిక చేసిందని, అందుకు ఏపీ వ్యాప్తంగా ఇప్పటికే 90నామినేషన్లు అందాయన్నారు. సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ సీవీ అచ్యుతరావు మాట్లాడుతూ ఏపీ విభజన తర్వాత తొలిసారి భారీ ఎత్తున నిర్వహించనున్న పురస్కార కార్యక్రమం ఇదన్నారు.

## నేడు పోర్టు స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమం

**విశాఖపట్నం, మేజర్ న్యూస్ :** విశాఖ వేదికగా జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల సన్నాహాల్లో భాగంగా ఆదివారం పోర్టు స్టేడియంలో వెయ్యి మందితో యోగాంధ్ర -2025 వేడుకలను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఉదయం 6.30 గంటల నుంచి యోగా అసోసియేషన్ సభ్యులు, యూసీడీ సభ్యులు, విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్లు మొత్తం వెయ్యి మంది కార్యక్రమంలో భాగస్వామ్యమై యోగాసనాలు వేయనున్నారు. ఈ మేరకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు.

## 9 నుంచి షర్మిల రాష్ట్రవ్యాప్త పర్యటన



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 7 (మేజర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేపట్టే చర్యలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఈనెల 9 వ తేదీ నుండి 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేపట్టనున్నారు. ఈ మేరకు అధిష్ఠాన వర్గం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయని కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు తెలిపారు. శనివారం ఆయన నియోజకవర్గ కేంద్రమైన కురుపాంలో విలేకరులతో మాట్లాడుతూ... మూడు విడతలుగా జరగనున్న ఈ పర్యటన తిరుపతి జిల్లాలో ప్రారంభమై, కృష్ణా జిల్లాలో ముగియనున్నదని, ఇందుకు గాను, ఈ నెల 20 వ తేదీన పార్వతీపురం మన్యం, అల్లూరి సీతరామరాజు జిల్లాలలో వైఎస్ షర్మిలా రెడ్డి పర్యటించనున్నారు. ఈ మేరకు ' పాడేరు' లో బహిరంగ సభలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ పర్యటనల్లో జిల్లాల్లో గల సమస్యలను తెలుసుకొని జిల్లా కాంగ్రెస్ బలోపేతానికి కార్యాచరణ రూపొందించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునర్ వైభవానికి కృషి చేస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అహ్మదాబాద్ తీర్మానంలో పొందు పరచిన పలు అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి, గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి జిల్లాలో జరిగే ఈ సమావేశాలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్, డిపార్ట్మెంట్, సెల్స్, జిల్లా మరియు నగర కాంగ్రెస్ కమిటీ నాయకులు, అసెంబ్లీ కో - ఆర్డినేటర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పని సరిగా పాల్గొనవసిందిగా పార్టీ అధిష్ఠానం ఆదేశించినట్టు చిన్నారావు పేర్కొన్నారు.

## పల్లా సింహాచలానికి గంటా నివాళి



**విశాఖపట్నం, జూన్ 7, మేజర్ న్యూస్:** కార్మిక నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం విశాఖ అభివృద్ధికి విశేష కృషి చేశారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. రాజేంద్రనగర్ లోని నివాసంలో సింహాచలం భౌతిక కాయానికి శనివారం పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పల్లా సింహాచలం మరణం టీడీపీకి, విశాఖ ప్రజలకు తీరని లోటని ఆయన పేర్కొన్నారు. టీ.ఎన్.టి.యు.సి. నాయకుడిగా పారిశ్రామిక ప్రాంతంలో కార్మికుల పక్షాన చేసిన పోరాటాలను ప్రజలు మరచిపోలేరన్నారు. సింహాచలం కుమారుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు గంటా తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

## 9న ఎంజీఎంలో వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో యోగాంధ్ర

**విశాఖపట్నం, జూన్ 7, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని వి ఎం ఆర్ డి ఎ ఆధ్వర్యంలో ఈ నెల 9 న యోగాసనాల కార్యక్రమం యోగాంధ్ర నిర్వహిస్తున్నట్లు వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ గారు, మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీ విశ్వనాధన్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 7 నుంచి 8 గంటల వరకు బీచ్ రోడ్ వుడా పార్క్ వెనుక ఉన్న ఎం జి ఎం పార్క్ లాన్ లో జరిగే ఈ యోగాసనాల కార్యక్రమం లో నగర ప్రజలు అందరూ పాల్గొనాలని కోరారు. ప్రవేశం ఉచితమని, ముఖ్యంగా యోగా సంస్థలకు చెందిన గురువులు, యోగ అభ్యాసకులు పాల్గొనాలని కోరారు. పాల్గొనే వారు సోమవారం ఉదయం 6.30 గంటలకు ఎం జి ఎం పార్క్ కి చేరుకోవాలని కోరారు.

## దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు జీఎంను నియమించడం హర్షణీయం: ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట జూన్ 7 మేజర్ న్యూస్ :-** ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం లో శరవేగంగా పనులు జరుగుతున్నాయని ఎస్.కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి తెలిపారు. శనివారం లక్కవరపుకోట మండల కేంద్రంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగు దేశం పార్టీ నాయకులతో కలిసి ఆమె ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.. ఈ సందర్బంగా.. ఆమె మాట్లాడుతూ రైల్వే జోన్ తొలి జీయంగా సందీప్ మాథుర్ ని నియమించడం శుభ పరిణామం...ఇందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాధాలు తెలియజేస్తున్నాం. అన్నారు గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం రైల్వే జోన్ ను నిర్లక్ష్యం చేయడం వల్ల పనులు ఆలస్యమయ్యాయి... జోను కు అవసరమైన 54 ఎకరాలు ఆనాటీ ప్రభుత్వం కేటాయించకుండా నిర్లక్ష్యం చూసి ఉత్తరాంధ్రకు తీరని అన్యాయం చేసింది. రైల్వే జోన్ ఏర్పాటుతో పెద్ద ఎత్తున మౌళిక సదుపాయలు అభివృద్ధి చెందడంతో పాటు రైల్వే ఆపరేషన్ లో కూడా సమర్థత పెరుగుతుంది... ఆయునప్పటికి వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ ను పక్కన పెట్టేసింది... రూ.149 కోట్ల రూపాయల వ్యయంతో 9 అంతస్థులతో రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం నిర్మాణం కూడా జరుగుతుంది.. గత 12 నెలల కాలంలో రూ. 75 వేల కోట్ల నేషనల్ హైవే ప్రాజెక్ట్ లు, రూ.72 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్ట్ లను కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్టానికి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకువచ్చి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నారు... రైల్వే జోన్ సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.. లిఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లు నాయుడు, జీ ఎస్ నాయుడు, సీనియర్ నాయకులు ఎర్నాయుడు, సర్పంచ్ నవీన్, క్లస్టర్ ఇంచార్జ్ రత్నాజీ, మాజీ సర్పంచ్ రాయవరపు రవి, దోకుల అచ్చెం నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మంత్రి లోకేష్ పర్యటన ఏర్పాట్లు పరిశీలన



**పార్వతీపురం, జూన్ 07, మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటనకు సోమవారం రానున్న దృష్ట్యా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్, పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ వి మాధవ రెడ్డి, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఏఎస్పీ అంకిత సురాన ఏర్పాట్లను పరిశీలించారు. పార్వతీపురం పట్టణంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సత్కార కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడే కార్యక్రమాన్ని స్థానిక రాయల్ కన్వెన్షన్ లో ఏర్పాటు పట్ల వసతులు పరిశీలించారు.

## జిల్లాలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలి: కలెక్టర్



**పార్వతీపురం, జూన్ 7, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్అన్నారు. ఈ మేరకు శనివారం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో మలేరియా ప్రభావిత ప్రాంతాలు ఉన్నాయని ఆయా ప్రాంతాల్లో మరింత సమర్థవంతంగా డ్రైవ్‌ను నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ప్రతి గ్రామంలో మంచి పారిశుద్ధ్య పరిస్థితులు ఏర్పడాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. అందుకు గ్రామ పంచాయతీలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున అవగాహన తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త సేకరణ జరగాలని వాటిని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. వ్యక్తిగతంగాను, గృహపరంగానూ పరిశుభ్రమైన వాతావరణం కలిగి ఉండాలని తద్వారా రోగాలకు దూరంగా ఉండవచ్చని అన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించాలని అన్నారు. నీటి నిలువకు అవకాశం లేకుండా ఖాళీ కొబ్బరి బోండాలు, సీసాలు, టైర్లు, పాత్రలు తదితర పరికరాలపై దృష్టి సారించి అవి ఎక్కడ లేకుండా చూడాలని అన్నారు. జూన్ నెలలోనే పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టడం వలన రానున్న నెలలో సులభతరం అవుతుందని చెప్పారు. మురుగు కాలువలలో ఆయిల్ బాల్స్ వేయడం, ఇతర దోమల నివారణ కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. గ్రామాల దగ్గరలో ఉండే నీటి వనరులలో గంభూజియా చేపలను వదలడం వలన లార్వా నిరోధక వ్యవస్థగా పనిచేస్తుందని చెప్పారు. ప్రతి ఇంట్లోనూ, బయట దోమల నివారణగా స్ప్రేయింగ్ జరగాలని ఆయన ఆదేశించారు. దోమ తెరల ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని అన్నారు. పురపాలక సంఘాల్లో కూడా పెద్ద ఎత్తున శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. కాలువలలో పూడికలు తీయాలని, మురుగునీరు ఎక్కడ నిలువ లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నవ వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 7 (మేజర్ న్యూస్):** కురుపాం మండల కేంద్రానికి చెందిన నవ వధూవరులు సువ్వాన మహేష్, శ్యామల దంపతులను ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శనివారం ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నవ వధూవరులు నిత్య నూతనంగా విరాజిల్లాలని ఆశీర్వదించారు.

## ఎస్‌జిటి ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్‌లోనే బదిలీలు చేపట్టాలి



**సీతానగరం జూన్ 7 మేజర్ న్యూస్:** ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయ బదిలీలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ప్రభుత్వ హామీ మేరకు మాన్యువల్ కౌన్సిలింగ్ పద్ధతి ద్వారా బదిలీలు చేపట్టాలని సీతానగరం మండల ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య డిమాండ్ చేసింది. ఇటీవల ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల తో చర్చల సమయంలో మాన్యువల్ కౌన్సిలింగ్ జరుపుతామని హామీ ఇచ్చి ఇప్పుడు వెబ్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు జరుపుతామని ప్రకటించడంతో దానిని వ్యతిరేకిస్తూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆందోళనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సీతానగరం మండల ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి మండల విద్యాశాఖ అధికారి సూరి దేముడుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉపాధ్యాయ ప్రతినిధులు ప్రభుత్వం చేపట్టిన వెబ్ కౌన్సిలింగ్ ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని మాన్యువల్ కౌన్సిలింగ్ లోనే బదిలీలు జరపాలని డిమాండ్ చేశారు. .ఈ నిరసన కార్యక్రమంలో యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి బి. ప్రసాదరావు, ఏపీటీఎఫ్ అధ్యక్షులు పి. సత్యనారాయణ, ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎస్. సత్యం నాయుడు పి ఆర్ టి యు అధ్యక్షులు సిహెచ్. ఈశ్వరరావు మరియు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూన్7,(మేజర్ న్యూస్):** జియ్యమ్మవలస మండలం, చంద్రశేఖరరాజపురం గ్రామానికి చెందిన కార్యకర్త పిన్నిటి పరసయ్య అమ్మ అయిన నారాయణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శనివారం వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు పల్లా రాంబాబు, ఎంపీపీ బొంగు సురేష్, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, తదితరులు ఉన్నారు.




## మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలుకుదాం

### మంత్రి సంధ్యారాణి



**పార్వతీపురం, జూన్ 07, మేజర్ న్యూస్ :** 2025 పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో రాష్ట్రంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించిన పార్వతిపురం మన్యం జిల్లా గిరిజన విద్యార్థులను స్వయంగా సన్మానించడానికి ఈ నెల 9న పార్వతీపురం వస్తున్న ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం పలుకుదామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ప్రజలకు పిలుపునిచ్చారు. మంత్రి పర్యటన సంబంధించి పార్వతిపురం కళ్యాణమండపంలో ఏర్పాట్లను శనివారం ఉదయం వారు పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా పార్వతీపురం మన్యం జిల్లా గిరిజన విద్యార్థులు రాష్ట్రంలోనే అత్యంత ఎక్కువ మార్కులు సాధించి రికార్డు నెలకొల్పారని వారిని స్వయంగా సన్మానించేందుకు మంత్రి లోకేష్ రావడం ప్రశంసనీయమన్నారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన మంత్రి లోకేష్. .. ఎమ్మెల్యే విజయ్ చంద్ర. పార్వతిపురం గత ఏడాదికాలంగా ఏపీ విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారని ఆ ఫలితాలు రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా నిలబెడతాయని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర స్పష్టం చేశారు. మంత్రి లోకేష్ చేపట్టిన సంస్కరణలతో గతంలో ఎప్పుడూ లేనివిధంగా పార్వతీపురం మన్యం జిల్లా గిరిజన విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించారని తెలిపారు. గుంటూరు, విజయవాడ, గోదావరి జిల్లాలకు మించిన ఫలితాలను మన గిరిజన విద్యార్థులు సాధించడం ప్రశంసనీయమన్నారు. అంతేకాక గిరిజన విద్యార్థులను స్వయంగా సన్మానించి వారిని ప్రోత్సహించేందుకు మంత్రి లోకేశ్ నేరుగా రావడం పార్వతీపురం విద్యార్థుల అదృష్టమని పేర్కొన్నారు. నారా లోకేష్ చేపట్టిన చర్యలతో గిరిజన విద్యార్థుల్లో నూతన ఉత్సాహం వెల్లువిరుస్తుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. కళ్యాణ మండపంలో విద్యార్థులకు మంత్రి లోకేష్ స్వయంగా ప్రతిభా పురస్కారాలు పంపిణీ చేసి నగదు ప్రోత్సాహకాలను అందిస్తారని తెలిపారు. ఆ తర్వాత టిడిపి ముఖ్య నాయకులతో సమావేశమై పలు అంశాలపై చర్చిస్తారని అనంతరం మరో కార్యక్రమంలో పాల్గొంటారని, సోమవారం సాయంత్రం ఏడు గంటల వరకు మంత్రి లోకేష్ పార్వతీపురంలో ఉంటారని ఆయన పర్యటనను విజయవంతం చేద్దామని కార్యకర్తలు నాయకులకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర సూచించారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్న పుస్తకాలను సీజ్ చేయాలి



**పార్వతీపురం, జూన్ 07, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నిబంధనలు కు విరుద్ధంగా అమ్ముతున్న పుస్తకాలు ప్రైవేట్ విద్యా వ్యవస్థలను సీజ్ చేయాలని ఏ ఐ ఎస్ ఎఫ్ ఐ నాయకులు దుర్గా, వికాస్, చరణ్, భూషణ్ నాని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థను పటిష్టం చేయవలసిన విద్యాశాఖ అధికారులే పూర్తిగా బాధ్యతా రహితంగా ఉన్నారని అన్నారు. బహిరంగంగా పుస్తకాలు వేల రూపాయి లో అమ్ముతున్న చర్యలు ఏవి అని ఆయన ప్రశ్నించారు? . లిఇది అధికారుల వైఫల్యమా లేదా ప్రభుత్వ వైఫల్యమా అర్థం కావడం లేదు అన్నారు. పార్వతీపురం వై కె యం కాలనీలో గల ఒక రూమ్ లో శ్రీకృష్ణ , భాస్కర్ స్కూల్ పుస్తకాలు బహిరంగంగా అమ్మకాన్ని అడ్డుకున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు. ఈ సమాచారం విద్యాశాఖ అధికారికి ఇచ్చినప్పటికీ ఏమాత్రం స్పందిన కనిపించలేదు అన్నారు. పుస్తకాలను వేలాది రూపాయల్లో వ్యాపారం చేస్తున్న వాటిని తక్షణమే సీజ్ చేయాలని ఆయన కోరారు. లేనియెల్ల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు దుర్గ, వికాస్, చరణ్, భూషన్, నాని తదితరులు పాల్గొన్నారు.




## ఏనుగులు వచ్చిన చోటుకి లేదా జూకి తరలించాలి



**సీతానగరం జూన్ 7 మేజర్ న్యూస్:** మన్యం జిల్లాలో తిరుగుతున్న ఏనుగులు గుంపును వచ్చిన చోటుకి లేదా జూకి తక్షణం తరలించాలని జిల్లా, సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి వేణు డిమాండ్ చేశారు ఈ మేరకు మండల పరిషత్ ఆవరణలో పత్రికా విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలో గత రెండు రోజులుగా ఏనుగుల గుంపు సంచరిస్తున్న విషయం విధితమే. గత రెండేళ్ళు క్రితం కూడా ఇలాగే మండలంలో ఏనుగులు గుంపు ప్రవేశించి పంటలు నాశనం చేశాయి. కానీ పంటలు నష్టపోయిన రైతులకు నేటికీ నష్ట పరిహారము చెల్లించలేదు, గత మూడు నెలలు క్రితం అప్పయ్యపేట వద్ద ఏనుగుల జోన్ ఏర్పాటు చేసి ఏనుగులను సంరక్షిస్తామని అటవీశాఖ అధికారులు పనులు ప్రారంభిస్తే సిపిఎం పార్టీగా అడ్డుకోవడం జరిగింది. అటవీ శాఖ అధికారులు గిరిజన దళిత రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా వారి భూములకు పట్టాలు ఇప్పిస్తామని, ఒక మూడు ఎకరాల పరిధిలో కుంకి ఏనుగులను తీసుకువచ్చి వాటి ద్వారా మచ్చిక చేయించి ఏనుగుల సంరక్షణ ఆపైన ఏనుగులు ఎక్కడ నుండి వచ్చాయో అక్కడికే తరలిస్తామని మాట ఇచ్చారు, నేటికీ కుకీ ఏనుగులు రాలేదు,కానీ ఇప్పుడు ఒరిస్సా నుండి తప్పిపోయిన ఏనుగులను అప్పయ్య పేట గ్రామానికి తరలిస్తున్నట్టు మండల ప్రజలు అనుమానిస్తున్నారు, మండల ప్రజలకు ప్రాణ నష్టం, ఆస్తి పంట నష్టం వాటిలకొండ తగు జాగ్రత్తలు తీసుకోవాలి కావున తక్షణమే అటవీ శాఖ అధికారులు ప్రభుత్వము ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు, మండల నాయకులు గవర వెంకటరమణ, పార్టీ సభ్యులు చందనపల్లి కృష్ణ,వై రామారావు పాల్గొన్నారు.రు. గ్రామాల దగ్గరలో ఉండే నీటి వనరులలో గంభూజియా చేపలను వదలడం వలన లార్వా నిరోధక వ్యవస్థగా పనిచేస్తుందని చెప్పారు. ప్రతి ఇంట్లోనూ, బయట దోమల నివారణగా స్ప్రేయింగ్ జరగాలని ఆయన ఆదేశించారు. దోమ తెరల ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని అన్నారు. పురపాలక సంఘాల్లో కూడా పెద్ద ఎత్తున శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. కాలువలలో పూడికలు తీయాలని, మురుగునీరు ఎక్కడ నిలువ లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పరిశీలించిన ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు



**గరుగుబిల్లి, జూన్ 7, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా మండల పరిధిలోని నాగూరు గ్రామంలోని చవక బంధలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారా యణ (సత్తిబాబు) పరిశీలించారు. ఈసందర్భంగా ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొన్న వేతనదారులతో మాట్లాడి తగు సూచనలు సలహాల ను అందజేశారు.అనంతరం ఎంపీ టీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్య నారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులు సమయపాలన పాటించి ప్రభుత్వం నిర్దేశించిన వేతనం పొందాలని వేతనదారులను కోరారు.అదే విధముగా ఉపాధి హామీ పథకం అధికారులు ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేపడితే వేతనం గిట్టుబాటు అవుతుంద న్నారు.ప్రస్తుతం ఎండలు తీవ్రత దృష్ట్యా వేతనదారులు ఉదయం 6 నుంచి పదిన్నర గంటల వరకు అదే విధముగా మధ్యాహ్నం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు పనుల్లో పాల్గొనాలని కోరారు. ఎండలు తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులు వడదెబ్బకు గురికా కుండా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈపరిశీలనలో జనసేన పార్టీ నాయ కులు కేతిరెడ్డి అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పర్యటన ఏర్పాట్లలో పాల్గొన్న విప్ జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 7 (మేజర్ న్యూస్):** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటనకు ఈనెల 9 సోమవారం రానున్న దృష్ట్యా పార్వతీపురంలో చేపడుతున్న ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి ఏర్పాట్లలో శనివారం పాల్గొన్నారు. పార్వతీపురం పట్టణంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష లలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సత్కార కార్యక్ర మంలో పాల్గొని, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడే కార్యక్ర మాన్ని స్థానిక రాయల్ కన్వెన్షన్ లో ఏర్పాటు పట్ల వసతులు రాష్ట్ర సిసి సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తో పాటు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, జా యింట్ కలెక్టర్ తదితర ఉన్నతాధి కారులతో సహా పరిశీలిం చారు.అనంతరం చిన బొండ పల్లిలో జరిగే కార్యక్రమ ఏర్పాట్లను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, సర్వ శిక్ష అభియాన్ ఏపీసీ తేజేశ్వరరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధి కారి బి.చంద్ర శేఖర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి



**నెల్లిమర్ల, జూన్ 7, మేజర్ న్యూస్:** సెకండరీ గ్రేడ్ ఉపాధ్యా యుల బదిలీలకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల నాయ కులు డిమాండ్ చేశారు. నెల్లిమర్ల ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎంఈఓ ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తికి శనివారం వారు వినతిపత్రం అందజేశారు. బదిలీ ప్రక్రియలో అసంబద్ధాలను సవరించాలని కోరారు. ఉపాధ్యాయులకు ఇంతవరకూ జరిగిన బదిలీలు, పదోన్నత ప్రక్రియలో సాంకేతిక పరమైన సమస్యలు తలెత్తడం వల్ల చాలా మంది నష్టపోయారని చెప్పారు. నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిదర్ ఇచ్చిన హామీ మేరకు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మాన్యువల్ గా బదిలీ కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. చాలామంది ఉపాధ్యాయులు రిక్వెస్ట్ బదిలీ పెట్టుకోగా వెబ్ సైట్లో తప్పనిసరి బదిలీగా చూపించడంతో వారంతా వెబ్ ఆప్షన్ పెట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తుది సీనియారిటీ జాబితా విడుదల చేయకుండా, గ్రీవెన్స్ పరిష్కారం గాకుండా ఆప్షన్ పెట్టుకోవాలని ఒత్తిడి చేయడంతో చాలామంది ఉపాధ్యాయులు నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యూటీఎఫ్, ఏపీటీఎఫ్, పీఆర్టీయూ సంఘాల ప్రతినిధులు పతివాడ త్రినాథ్, ఉండ్రు శ్రీనివాసరావు, కెవెస్ఎస్ గణేష్, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు ఉన్నారు.

## వైసీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన జోగారావు



**పార్వతీపురం, జూన్ 07, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మండలం గంగాపురం పంచాయతీ కోరి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బొత్స చంటి మామయ్య పూడి మన్మదరావు అనారోగ్య కారణంగా నేడు అకాల మరణం చెందిన విశయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు మరికీ గ్రామానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి జరిగిన విషయం తెలుసుకునీ చాలా విచారం వ్యక్తం చేస్తూ వారిని ఓదార్చడం జరిగినది. ఈ పరామర్శ లో మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, వైస్ ఎంపీపీ బంకురి రవికుమార్, స్థానిక సర్పంచ్ సింగిరెడ్డి శ్రీరాములు నాయుడు, రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శులు వై తిరుపతిరావు, బి వాసుదేవరావు, నాయకులు కార్యకర్తలు అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రామతీర్థంలో అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శన



**నెల్లిమర్ల, జూన్ 7, మేజర్ న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి దేవ స్థానంలో శనివారం చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విజ యనగరానికి చెందిన మయూరి నృత్యాలయ విద్యార్థులు స్వామి వారి సన్నిధిలో సంప్రదాయ నృత్యా లు ప్రదర్శించారు. ముఖ్యంగా వీరు ప్రదర్శించిన రఘుకుల తిలకా రారా అనే నృత్యం భక్తు లను ఎంతగానో అలరించింది. శనివారం రామస్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించు కున్నారు. భక్తులు నృత్యాలను తిలకించి, చిన్నారులను అభినం దించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలతో రామతీర్థం దేవస్థాన ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది.

## 9న గ్రామ పంచాయతీల్లో యోగాంధ్ర ర్యాలీ : ఎంపీడీవో



**గరుగుబిల్లి, జూన్ 7, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో యోగాంధ్ర కార్య క్రమంపై ఈ నెల 9వ తేదీన మాస్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుం దని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. ఈమేరకు శనివారం స్థానిక విలేకరు లతో మాట్లాడారు.గ్రామపంచాయ తీల్లో నిర్వహించనున్న యోగాంధ్ర మాస్ ర్యాలీని వెలుగు మరియు మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథ కం సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరుగుతుందన్నారు. యోగాం ధ్ర మాస్ ర్యాలీని గ్రామపంచాయ తీల్లో విజయవంతం చేసేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు చేపట్టాల్సిన ఉందని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు. ఆయా శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉందన్నారు.

## రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి




**ఇచ్చాపురం, జూన్ 7, మేజర్‌న్యూస్:** కార్మిక వర్గానికి నష్టదాయకంగా రాష్ట్రంలో కార్మిక చట్టాలను మారుస్తూ క్యాబినెట్ నిర్ణయించడాన్ని సిఐటియు ఖండిస్తున్నది. ఆ మార్పులను ఉపసంహరించుకోవాలని ఈరోజు అచ్చుతాపురం లో జరిగిన కార్యక్రమం సేటు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము అస్తాపురం మండల కన్వీనర్ కే సోమినాయుడు మాట్లాడుతూ 50 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్న షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్లో గత 13 సంవత్సరాలుగా కనీస వేతనాల సవరణ జరగలేదు. కనీస వేతనాల బోర్డును నియమించలేదు. 20 లక్షల మందికి పైగా పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు పథకాలను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించలేదు. కాంట్రాక్: ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమావేతనం అమలు చేయడం లేదు. వీటి అమలుపై చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం నోరు మెదపడం లేదు. కానీ మోడీ ప్రభుత్వ విధానాలను అమలు చేయడానికి తహ తహలాడుతున్నది. కార్పొరేట్ల ప్రయోజనం కోసం పని గంటలు, ఓటి కాలాన్ని సాధికారిత పేరిట రక్షణ కల్పించకుండా మహిళల చేత రాత్రిపూట పని చేయించాలని నిర్ణయించింది. నిజంగా కార్మికులపై చిత్త శుద్ధి ఉంటే పెరిగిన ధరలకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కనీస వేతనాల సవరణ వెంటనే చేయాలని, మహిళల రక్షణకు చర్యలు చేపట్టాలని, కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కొత్త లేబర్ కోడ్స్ తెచ్చి, కార్మికవర్గం హక్కులు హరించ చూస్తున్న బీజేపీ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగానే రాష్ట్ర క్యాబినేట్ నిర్ణయాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా పరిపాలన సాగిస్తున్నది. కార్మిక హక్కులపై దాడి చేస్తున్నది. దానిలో భాగంగానే లేబర్కోడ్ను తెచ్చింది. మన రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వం అదే విధానాలను అమలు చేస్తున్నది, అచ్చుతాపురం ఎస్సీ జడ్, ఫార్మా, అధిష్టాన్ వంటి పరిశ్రమలో మహిళలతో రాత్రి వేళల్లో పని చేయించడానికి వీలుగా కంపెనీలకు అవకాశం కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే మహిళలకు రక్షణ కరవైన నేపథ్యంలో మహిళలకు రక్షణ కల్పించకుండా రాత్రిపూట పని చేయించాలనుకోవడం అవివేకం. అటువంటి రక్షణ చర్యలు రాష్ట్రంలో లేకపోవడం వలన మహిళలపై దాడులు జరుగుతున్నాయి. కార్పొరేట్ శక్తులకు ప్రయోజనం కలిగించడానికే రాష్ట్ర క్యాబినెట్ ఇటువంటి నిర్ణయాలు చేసింది. ఈ నిర్ణయాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. మారిశెట్టి .అప్పారావు, బోరా. శంకర్రావు, వాసుపల్లి. కాసుబాబు, నూకమ్మ ,దర్గా, నాగమణి పాల్గొన్నారు.

## ప్రతిభ అవార్డుకు నాగులపల్లి విద్యార్థి ఎంపిక



**మునగపాక, జూన్ 7, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పదవ తరగతిలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రకటించిన సైనింగ్ స్టార్ అవార్డుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాగలాపల్లి, కి చెందిన పి నవదీప్ సూర్య ఎంపిక కావడం జరిగినది. ఈ విద్యార్థికి 9వ తేదీన అనకాపల్లి నందు గౌరవ జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర మరియు కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా 20వేల నగదు, మెడల్ మరియు సర్టిఫికెట్ అందజేస్తారని హై స్కూల్ కమిటీ చైర్మన్ పొలమరశెట్టి మురళి నూకలయ్య తెలిపారు . ఈ సందర్భంగా నూకాలయ్య మాట్లాడుతూ ప్రైవేటు కార్పొరేట్ స్కూలుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని అన్నారు ప్రధానోపాధ్యాయులు కే శంకర్రావు గారు, విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు హర్షం ప్రకటించారు.

## జగన్ విధానాలతో వైకాపా ఖాళీ ఖాయం

### ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్



**అచ్యుతాపురం, జూన్ 7, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి జనసేన పార్టీ కార్యాలయంలో జన సైనికులుఆధ్వర్యంలో ఆధ్వర్యంలో యలమంచిలి రాంనగర్ పదో వార్డు చెందిన వైకాపా నాయకులు మరియు కార్యకర్తలు 10 మంది జనసేనలో చేరారు, వీరికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కండువాలు వేసి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## రైతు అవగాహన సదస్సు




**మునగపాక, జూన్ 7, మేజర్‌న్యూస్:** మండలంలో పల్లపు ఆనందపురం,కుమారపురం గ్రామాల్లో, వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.సి. టి కృషి విజ్ఞాన కేంద్రం భూసార శాస్త్రవేత్త బి శ్రీహరి రావు మట్టి యొక్క ఆరోగ్య పరిరక్షణ గురించి, సహజ ఎరువుల వాడకం గురించి రైతులకు వివరించారు అలాగే వరి నాడు మడి యాజమాన్యం గురించి, పచ్చి రొట్టె ఎరువుల వల్ల ఉపయోగాల గురించి రైతులకు తెలిపారు. అలాగే పశు వైద్య శాస్త్రవేత్త డా విజయ రాజ్ఞి పశు గ్రాస సాగు గురించి, వానా కాలంలో పశువుల పరిరక్షణ గురించి రైతులకు వివరించారు. అలాగే పశు గ్రాస సాగు లో యూరియా వాడకాన్ని తగ్గించి జీవన ఎరువులు, పశువుల గేత్తం ఉపయోగించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు మాధవి పాల్గొని పచ్చి రొట్ట ఎరువుల రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్. సి వ్యవసాయ అధికారి విజేత పలుగుని రైతులకు వారి నాటు మడి యాజమాన్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రీ వెంకట సత్యనారాయణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రైతు వెన్నుముక కూటమి ప్రభుత్వం



**మునగపాక, జూన్ 7, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రపల్లి గ్రామ సచివాలయంలో రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు వరి విత్తనాలను జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరాహ నరసింగరావు, గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, బయట విత్తనాలు కొనుగోలు చేయకుండా, మన రైతు భరోసా కేంద్రంలో వచ్చిన విత్తనాలనే రైతుల వాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో గొల్లల పాలెం సర్పంచ్ మొల్లి వెంక నాయుడు, కూటమి నాయకులు మల్ల శేషుబాబు, సూరిశెట్టి నరసింహమూర్తి,పథకం శెట్టి రాము, అగ్రికల్చర్ అసిస్టెంట్ అధికారిని, తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపిణీ చేసిన స్పీకర్



**నర్సీపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును నియోజకవర్గంలోని నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామానికి చెందిన శ్రీమతి పెట్ల నారాయణమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 4,00,000 ఆర్థిక సాయం చెక్ ను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుంబాలకు సీఎం సహాయనిధి గొప్ప భరోసాగా నిలుస్తోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి అనేక పేద కుటుంబాలకు ఆపద సమయంలో ఆశ్రయంగా మారిందన్నారు. గత పది నెలల్లో నియోజకవర్గం లోని 31 మందికి పైగా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గబ్బాడ మాజీ ఎమ్ పి టి సి ఈర్ల రాజబాబు, పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ ఎమ్ రాజునాయుడు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ అప్పలనాయుడు, వైస్ ప్రెసిడెంట్ రాజు నాయుడు, వేమల సత్యన్నారాయణ, పోతల గణేష్ ఇతరలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం నిర్వహణ కమిటీ ఎన్నిక



**నర్సీపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** మధ్యాహ్న భోజనం నిర్వాహకుల సంఘం సమావేశం నర్సీపట్నంలో హై స్కూల్ లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం ప్రసన్న హాజరయ్యారు మధ్యాహ్నం భోజనం కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలన్నారు అనంతర నర్సీపట్నం మధ్యాహ్న భోజనం నిర్వహణ సంఘం మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది మండల అధ్యక్షులుగా జల్లూరు నాగ రాజు కార్యదర్శిగా సత్యవేణి ఉపాధ్యక్షులుగా నూక రత్నం సహాయ కార్య దర్శిగా లావణ్య కోశాధికారిగా కుమారి మండల కమిటీ సభ్యులుగా లవ కుమారి వరలక్ష్మి లక్ష్మి మనీ చింతల్లి లక్ష్మి ఎన్నుకున్నారు కమిటీ సభ్యులు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం సంఘం కోసం కనీస వేతనాల కోసం కార్మికుల పక్షాన అండగా నిలబడి పోరాడుతామని తెలిపారు.

## కీ.శే పల్లా సింహాచలం కి అశ్రు నివాళి

**భీమునిపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర బి.సి. వర్గాల ఆశాజ్యోతి కీ.శే.పల్లా సింహాచలం శనివారం స్వర్గస్తులు అవ్వడం తీరని లోటు, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, ఆయన కుటుంబానికి మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కాశీ విశ్వేశ్వర ఆలయానికి అగ్రనేతలు తాకిడి



**కొత్తూరు, జూన్ 7, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం మెట్టూరు బిట్ 2 నిర్వాసిత గ్రామంలో నిర్వసితులు నిర్మించిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయానికి వివిధ పార్టీలకు చెందిన అగ్ర నేతలు దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తన అనుచరులతో దేవాలాయాన్ని దర్శించు కొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. ఆ తర్వాత దేవాలయం అభివృద్ధికి 25వేల రూపాయలు ఎమ్మెల్యే గోవిందరావు విరాళంగా కమిటీ సభ్యులకు అందజేశారు. అదే రోజు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు తన అనుచరులతో కాశీ విశ్వేశ్వరునికి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం బిజెపి నేత సిరిపురం కు గ్రామస్తులు శాలువ తో కప్పి సన్మానించారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మరియు జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ మెట్టూరు బిట్ 2 గ్రామం వెళ్లి కాశీ విశ్వేశ్వరస్వామిని దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తనకు ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. దర్శనం తర్వాత మెట్టూరు బిట్ 2కు విచ్చేసిన తన పాత అనుచరులను కలసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకొన్నారు. అదేవిధంగాఆలయ కమిటీ ఆహ్వానం మేరకు వైసీపీ నేత జిల్లా పార్టీ కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు కాశీ విశ్వేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతిష్ట కార్యక్రమం రోజున దేవాలయం అభివృద్ధికి తన వంతు సహాయం గా 25 వేల రూపాయలు విరాళంగా కమిటీ సభ్యులకు అంద జేశారు. మెట్టూరు బిట్ 2గ్రామం శనివారం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అగ్రనేతలు తాకిడితో సందడిగా మారింది.

## వార్డుల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు

**- శంకుస్థాపనలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత**



**ఆమదాలవలస, జూన్ 7, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో రూ. 12 లక్షల నిధులతో నిర్మించనున్న, సిసి రోడ్లు, కాలువల నిర్మాణాల పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆధ్వర్యంలో, కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వార్డులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. సిసి రోడ్లు, మురుగు కాలువలు లేని ప్రాంతాలను గుర్తించి సత్వరమే నిర్మాణాలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో నానా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్, కాంట్రాక్టర్ కూన ఆంజనేయులు, టిడిపి నాయకులు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలపై కళాజాత



**ఆమదాలవలస రూరల్, జూన్ 7, మేజర్‌న్యూస్:** బ్యాంకు పేరుతో జరిగే ఆన్లైన్ మోసాలపై ఖాతాదారుల అప్రమత్తంగా ఉండాలని జిల్లా డిస్టిక్ కోఆర్డినేటర్ హరినాథ్ తెలిపారు. ఆమదాలవలస మండలం సైలాడ గ్రామంలో ఆర్బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో శనివారం కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాకారుల ద్వారా ఆర్ధిక అక్షరాస్యత అవగాహన ప్రోగ్రాం జరుపబడింది. సైబర్ మోసాలు కొరకు టోల్ ఫ్రీ1930, రిజర్వ్ బ్యాంక్ – ఇంటిగ్రేటెడ్ అంబడ్స్ మన్ టోల్ ఫ్రీ:14448 ఫోన్ చేసి పిర్యాదు చేయాలని సూచించారు. బ్యాంకుల పేరుతో ఎటువంటి సమస్యలు వచ్చినా నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. ఖాతాదారుల అప్రమత్త లేకుంటే ఖాతాల నుంచి సొమ్మును దోచుకుంటారని తెలిపారు. ఇతరులకు ఆధార్, ఓటిపిలను చెప్పరాదని తెలియజేశారు. ఎఫ్ ఎల్ సి కౌన్సిలర్ రవిబాబు, టెక్నికల్ అసిస్టెంట్ సుజాత, ఫీల్డ్ అసిస్టెంట్ కూర్మారావు కళాజాతి బృందం రమేష్, తారకరామారావు, సీ ఎఫ్ ఎల్ సిబ్బంది వెంకటేష్, చంద్రశేఖర్ ఉన్నారు.

## మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి

**- ఆమదాలవలస ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక**



**ఆమదాలవలస, జూన్ 7, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి వేదికతో జరిగిన చర్చల్లో ఎస్జీటీ ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించడానికి అంగీకరించినప్పటికీ ప్రభుత్వం తన పద్ధతిలో మరల ఇప్పుడు వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించడానికి నిర్ణయించడం దుర్మార్గమైన చర్య. ప్రభుత్వం ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేకపోవడం చాలా హేయం మైన చర్య గా మేము భావిస్తున్నాము. ఉపాధ్యాయ వర్గాలకు ఆర్థికపరమైన అంశాలలో ప్రభుత్వం ఎటువంటి మేలు ఇప్పటికీ చెయ్యనప్పటికీ ప్రభుత్వ చర్యలు ఉపాధ్యాయ లోకానికి తీరని నష్టాన్ని చేకూర్చావుగా ఉన్నాయి. ఈ బదిలీలు ఆర్థికతర అంశాలకు చెందినది అదే విధంగా మాన్యువల్ కౌన్సిలింగ్ కూడా ప్రభుత్వం నిర్వహించలేనటువంటి నిస్సాహయస్థితిలో ఉండడం, వారికి సరైన సౌకర్యాలు లేని కారణం చేత మ్యాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించలేమని చెప్పడం ప్రభుత్వం యొక్క చేతకానితనానికి ఇది ఒక నిదర్శనం. అందులో భాగంగా ఈరోజు ఉమ్మడి వేదిక తరఫున ఆముదాలవలస ఎంఆర్సి వద్ద అన్ని ఉపాధ్యాయ సంఘాలు కలిసి నిరసన తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని ఎస్జీటీలకు మ్యాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించినట్లయితే ఉద్యమాన్ని ఇంకా తీవ్ర తరం చేస్తామని డిఈఓ ఆఫీస్ దగ్గర నిర్వహించే ముట్టడి కార్యక్రమానికి ఉవ్వెత్తున ఉపాధ్యాయ లోకం హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఉమ్మడి వేదిక తరపున ఉపాధ్యాయులను కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్స్ కు ఆరుగురు విధ్యార్థులు ఎంపిక

కొత్తూరు, జూన్ 7, మేజర్‌న్యూస్: కొత్తూరు మండలంలో పదవతరగతి పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులు ప్రభుత్వం నిర్వహిస్తున్న షైనింగ్ స్టార్స్ కు ఎంపిక చేసినట్లు మండల విద్యాశాఖ తెలియజేసింది. మెట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బర్రి హరిణి , ఎంపికైంది. మిగిలిన ఐదుగురు విద్యార్థులు నాలుగు ప్రైవేట్ పాఠశాలల నుండి ఎంపికైనట్లు విద్యాశాఖ వెల్లడించింది.రాజ్ శ్రీనివాస్ పాఠశాల నుండి పప్పు మోక్షశ్రీ కొండగొట్టి పనీంద్ర, భారతీయ విజ్ఞాన కేంద్రం నుండి పాలో అరుణ్ కుమార్ ,మహర్షి విద్యాలయం నుండి నంబూరి సాహిత,టోంపల లోచిత, ఎంపిక చేసారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



**మెలియాపుట్టి, జూన్ 7, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం చీపురుపల్లి (పెద్దమడి) ఆర్ అండ్ ఆర్ గ్రామస్తులు,ఆఫ్ షోర్ రిజర్వాయర్ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు పాతపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు వారు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే ఎంజిఆర్ మాట్లాడుతూ ....వీలైనంత త్వరలో మహేంద్ర తనయ ఆఫ్సోర్ రిజర్వాయర్ నిర్వాసిత గ్రామాలలో డ్రైనేజ్,సిసి రహదారులు,ఎలక్ట్రిసిటీ తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

## మెలియాపుట్టిలో అమ్మవారు ఉత్సవాలు



**మెలియాపుట్టి, జూన్ 7, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండల కేంద్రం లో శ్రీ మర్రి పోలేరమ్మ తల్లి అమ్మవారు ఉత్సవాలు ఆదివారం నుండి మంగళవారం వరకు మూడు రోజులు పాటు ఉత్సవాలు వైభవముగా నిర్వహించుటకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు. మొదటి రోజు ఆదివారం అమ్మవారిని ఆహ్వానం పలికి ఉజ్జాపన చెప్పి గాంధీ ,నాయుడు ఇంటికి తెస్తారు. అలాగే గ్రామ ఉపదేవతలైన ఉజ్జిడమ్మ, మరిడమ్మ ,బండార్లమ్మ తల్లులకు మురాటలతో చల్లదనం చేస్తారు, 9వ తేదీ సోమవారం ఉదయం అమ్మవారి ఆలయంలో మహిళల చే కుంకుమ పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం అమ్మ తల్లికి గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తారు. 10వ తేదీ మంగళవారం ఘటాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తారు. అమ్మవారు ఉత్సవాలు లో గ్రామస్తులు అందరూ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారు కృపకు పాత్రులు కావాలని, అమ్మవారి ఉత్సవాలు విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## వాణిజ్య అవసరాలకు గృహ సిలిండర్స్

**- పట్టించుకోని అధికారులు..**



**నరసన్నపేట, జూన్ 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని అన్ని వాణిజ్య అవసరాలకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు బహిరంగంగా వినియోగిస్తున్నారు. వాణిజ్య అవసరాలకు ప్రత్యేకించి గ్యాస్ సిలిండర్లు వాడవలసి ఉన్నా, ఎక్కడ అటువంటి వాడకం జరగడం లేదు. గృహ వినియోగ సబ్సిడీ సిలిండర్లను గ్యాస్ ఏజెన్సీల వారు హెూటల్స్ కు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ కు నియమ నిబంధనలకు వ్యతిరేకంగా సరఫరా చేయడంతో వాణిజ్య అవసరాలకు గృహ సిలిండర్ల వాడకం బాగా పెరిగింది. వీటిని నిరోధించవలసిన సంబంధిత శాఖల అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో పట్టణంలో విచ్చలవిడిగా గృహ సిలిండర్ల వినియోగం పెరిగింది. వాణిజ్య అవసరాలకు ప్రత్యేక సిలిండర్లు వినియోగించాలి కానీ తక్కువ రేటుకు వచ్చే గృహ సిలిండర్లను గ్యాస్ సరఫరాదారులను మేనేజ్ చేసి వినియోగిస్తున్న సంఘటనలు అన్ని హెూటల్లోనూ దర్శనమిస్తున్నాయి , ఇప్పటికైనా అధికారులు కనీస స్పందనతో వాణిజ్య అవసరాలకు గృహ వినియోగ సిలిండర్లను ఉపయోగిస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రేషన్ కు బదులు నగదు బదిలీ పథకం వద్దు !

### – ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**దేవరాపల్లి, జూన్ 7, మేజర్‌న్యూస్:** ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్)లో రేషన్ కు బదులు నగదు బదిలీ ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం అయిన ఒక ప్రకటన విడుదల చేశారు. పిడిఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు చట్టం ప్రకారం 14 రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేయవలసి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం పదే పదే రేషన్ అవసరం లేకపోతే డబ్బులు తీసుకోవచ్చనని పేదలను రేషన్ లబ్ధిదారులను ప్రోత్సహించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు తోంభై శాతం మందికి పడటం లేదన్నారు. నగదు బదిలీ అమలు జరిగితే రాష్ట్ర అర్థిక పరిస్థితులు బాగలేదని ప్రజాపంపిణీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయాలని చూస్తుందని తెలిపారు.

కేరళ రాష్ట్రం తరహాలో మూడు కార్డుల విధానం అమలు చేయాలన్నారు. అక్కడ ఇస్తున్న విధంగా లబ్దిదారులకు పదిహేడు రకాల నిత్యావసర సరుకులు అందించాలన్నారు. రేషన్ మాఫియాకు ప్రధానంగా అధికార పార్టీలకు చెందిన నాయకులే సూత్రధారులని ఆరోపించారు. మండలానికో ఏజెంట్ ను నియమించుకుని రేషన్ బియ్యాన్ని సేకరించి, రీసైక్లింగ్ కు పాల్పడుతున్నారని తెలిపారు. గతంలో వామపక్ష పార్టీలు చేసిన పోరాటాల ఫలితంగా 1955 లో దేశంలో పిడిఎస్ వ్యవస్థను ప్రవేశ పెట్టారన్నారు.

ఇప్పటికీ దేశంలో 80 కోట్ల మంది దీనిపై ఆధారపడి సమాజంలో జీవిస్తున్నారని తెలిపారు.అసమానతలు నిర్మూలించనంత వరకు రేషన్ పంపిణీని కొనసాగించ వలసిందేనని.డిమాండ్ చేసారు రేషన్ పంపిణీని,నిర్వీర్యం చేసే క్రమంలో నగదు బదిలీకి కేంద్రంలో బిజెపి,ప్రభుత్వం,పూనుకుంటుందన్నారు పిడియస్ లో రేషన్ కు బదులు నగదు బదిలీ ఆలోచనను విరమించు కోవాలని, 2013 ఆహార భద్రతా చట్టం ప్రకారం 14 రకాల నిత్యావసర సరుకులను అందించాలని,రేషన్ అందని సుదీర్ఘమైన గ్రామాలకు గిరిజన గ్రామాలకు పేదలకు ఎం డి యు వ్యవస్థను కొనసాగించి రేషన్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మరణం యాదవ జాతికి తీరని లోటు



**కశింకోట, జూన్ 7, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం 2 మాజీ ఎమ్మెల్యే, విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు పల్లా సింహాచలం మృతి యావత్ యాదవ్ జాతికి తీరని లోటని విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షులు నంబారు సత్యారావు తెలిపారు.

పల్లా సింహాచలం ఉమ్మడి విశాఖ జిల్లాలోని యాదవ్ జాతి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని సందర్భంగా తెలిపారు. జిల్లాలోని ప్రతి పల్లెలో పర్యటించి యాదవ జాతిని చైతన్య పరిచారని సత్యా రావు పేర్కొన్నారు. యాదవ కులస్తులు మహోన్నతమైన వ్యక్తిని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ జిల్లాలో పటిష్టమైన నాయకత్వం గల నాయకుడు పల్లా సింహాచలం అని తెలిపారు. పళ్ళ సింహాచలం నాయకత్వంలో 15 సంవత్సరాలు జిల్లా యాదవ సంక్షేమ సంఘం లో ఉపాధ్యక్షునిగా పనిచేశానని, ఆయన నాయకత్వంలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవర్చుకున్నామని ఈ సందర్భంగా నంబారు సత్యారావు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని నంబారు సత్య రావు తెలిపారు .

## యోగా సాధన తోనే ఆరోగ్యం




**అనకాపల్లి, జూన్ 7, మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు సారధ్యంలో స్థానిక ఇండోర్ స్టేడియంలో శనివారం. యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావునాయుడు మాట్లాడుతూ ఉంటుందన్నారు. యోగ ప్రాధాన్యతను ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. ప్రతిరోజు మనం పాఠశాలలో నిర్వహించే ప్రార్ధన, డ్రిల్ కార్యక్రమాల్లో యోగా ప్రయోజనాల గురించి విద్యార్దులకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఇందుకు ప్రతీ ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో అనకాపల్లి విద్యాశాఖ కూడా పూర్తిస్థాయిలో పాల్గొనడం హర్షనీయమన్నారు. అనకాపల్లి జిల్లా పరిధిలోని అన్ని విభాగాలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నాయని వివరించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ యోగా అవగాహనా కార్యక్రమాల్లో మన యోగాంధ్ర తొలి స్థానంలో ముందంజలో ఉంటే, రాష్ట్రంలో అనకాపల్లి జిల్లా ముందంజలో ఉందని అన్నారు. విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహాకరించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం, అవగాహన సదస్సు, పట్టణంలోని పలు మార్గాల్లో యోగాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పొన్నాడ అప్పారావు, ఆయుష్ విభాగం ఇన్చార్జి డాక్టర్ లావణ్య, డి ఎస్ డి ఓ రమణ, యోగా గురువులు మంగయ్య, అప్పారావు, దొరమ్మ నాయుడు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మోటూరు నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకట్రావు, మహాలక్ష్మి నాయుడు, మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ఆయుష్, యోగా విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర ధ్యాన మందిరం 8వ వార్షికోత్సవం



**కశింకోట, జూన్ 7, మేజర్‌న్యూస్:** మేజర్ పంచాయతీ అయినా కసింకోటలో శివాలయం వద్ద గల శ్రీ వెంకటేశ్వర ధ్యాన మందిరం 8వ వార్షికోత్సవం రేజేటి రామాచార్యులు పర్యవేక్షణలో రేజేటి మారుతి, రేజేటి చరణ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం శ్రీ విశ్వక్సేన పూజ, భగవత్ పుణ్యాహవచనం, రక్ష సూత్ర బంధన, దీక్ష ధారణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపారు.అనంతరం స్వామి వారికి అభిషేకం విశేష అర్చన, తీర్థప్రసాదాల వితరణ జరిపారు. మధ్యాహ్నం భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం6 గంటలకు శ్రీ పద్మావతి అలివేల మంగ సమేత శ్రీ శ్రీనివాస కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఇంకా కసింకోట పురవీధులలో శ్రీ గరుడోత్సవం (తిరువీధి సేవ) జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, డాక్టర్ బుజ్జి సూర్య మల్లేశ్వరరావు, రెడ్డి త్రినాథ్, సూరిశెట్టి సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూరి మసీదులో బక్రీద్ వేడుకలు



**కశింకోట, జూన్ 7, మేజర్‌న్యూస్:** కశింకోట నూరి మసీదులో బక్రీద్ వేడుకలు ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనల మధ్య స్నేహభావాన్ని పెంపొందించుకుంటూ ఆనందంగా జరుపుకున్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా మేజర్ పంచాయతీ కశింకోట నూరి మసీదులో మత గురువు జియా హుల్ రెహమాన్ సమక్షంలో పవిత్ర ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈద్ ఆల్ ఆదా (బక్రీద్) త్యాగానికి ప్రతీక ఈ పండుగ అన్నారు ఖురాన్ ప్రామాణికంగా అల్లా ఆదేశానుసారం ఇబ్రహీం ప్రవక్త తన కుమారుడైన ఇస్మాయిల్ బలి ఇవ్వడానికి తీసుకువెళ్లే సంప్రదాయాన్ని స్మరిస్తూ ప్రపంచంలోని ముస్లింలు జరుపుకునే వార్షిక పండుగ నేడు మనం జరుపుకుంటున్నామన్నారు. బక్రీద్ అంటే బకర్... ఈద్ అని అర్థం బకర్ అంటే జంతువు అని ఈద్ అంటే పండుగ జంతువును ఖుర్బానీ (దానం) ఇచ్చే పండుగ కాబట్టి దీనిని బక్రీద్ అన్నామన్నారు. టిడిపి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు, నూరి మసీదు నూతన అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ షేక్ కరీముల్లా రెహమాన్ (బాబర్) మాట్లాడుతూ భక్తికి, విశ్వాసానికి, త్యాగనిరతికి, దాతృత్వానికి ప్రతీకగా నిలిచే ఈ బక్రీద్ పర్వదినాన్ని సమాజంలో ఐక్యత, సోదర భావం, సౌభ్రాతృత్వం పరిమళించేలా మనం ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. నిస్వార్థమైన ఆత్మీయత అనుబంధాలు వ్యాపింప చేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు ప్రజలందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు మాజీ అధ్యక్షులు షెహద్ రెహమ్ తుల్లా, హాజీ హసన్ మాస్టారు, ఎం ఏ రబ్బాని, ఎస్. ఎం.ఎం.ఏ అలీ, సయ్యద్ మహబూబ్ సుభాని, అబ్దుల్ రజీక్ ,సయ్యద్ అన్వర్, ముస్తఫా, అబ్దుల్ రషీద్ ఖాన్, ఇంతియాజ్ షరీఫ్, ఎం ఏ షఫీ, ఎంఏ మున్నా, షేక్ గౌస్, షేక్ సత్తార్, అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఆరుగురు విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులు



**రావికమతం, జూన్ 7, మేజర్‌న్యూస్:** మండలంలో ఇ ఏడాది 10వ తరగతి పరీక్షలు వ్రాసిన విద్యార్థులలో అత్యధిక మార్కులు సాధించిన 6 గురుకు షైనింగ్ స్టార్ అవార్డులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని ఎంఈఓ తలుపులు శనివారం తెలిపారు ఎస్. ఉదయ్ ప్రసాద్ నాయుడు 587,ఏ ఆర్ కె బర్డ్ కొత్తకోట, కలిగిరి వర్షిత లాస్య 568 కేజీబీవీ గర్ణికం, మట్టా హేమచంద్ 582 సిద్ధార్థ హై స్కూల్ రావికమతం, పల్లా రామకృష్ణ 580 సెయింట్ మేరీ కొత్తకోట, జె.దివ్య గర్ల్స్ హై స్కూల్ రావికమతం, కే భువన శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ కొత్తకోట లను షైనింగ్ స్టార్ అవార్డులు వరించేయని ఎంఈఓ తెలిపారు. వీరికి ఈనెల 9న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో క, మంత్రులు కలెక్టర్ అవార్డులు అందించనున్నారని ఆయన చెప్పారు.

## 10 లీటర్ల నాటు సారా పట్టివేత

**పాయకరావుపేట, జూన్ 7, మేజర్‌న్యూస్:** గుంటపల్లి గ్రామంలో శనివారం ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ టి.వెంకట అప్పలనాయుడు మరియు సిబ్బంది దాడులు నిర్వహించి 10 లీటర్ల నాటు సారా తరలిస్తున్న గుంటపల్లి గ్రామానికి చెందిన పాలిక ముసిలి అనే వ్యక్తిని పట్టుకుని కేసు నమోదు చేశారు. నాటు సారా తో పట్టుబడిన వ్యక్తి ప్రస్తుతం గుంటపల్లి టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఉన్నారు.అనంతరం కేసును పాయక రావుపేట ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ కు ట్రాన్స్ఫర్ చేశారు.పాయకరావుపేట ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఈ.సోమయ్య కేసు రిజిస్టర్ చేసి సదరు వ్యక్తిని ఎలమంచిలి కోర్టుకు తరలించగా కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది.ఈ దాడుల్లో అనకాపల్లి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ పీ.వీ గిరి,ఎక్సైజ్ సిబ్బంది ఎంఎస్ రాజు,సిహెచ్ మధుసూదన్ రావు,వి.సంతోష్ పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి మూగ జీవి బలి...



**సారవకోట, జూన్ 7, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం బుడితి గ్రామంలోని ఒక రైస్ మిల్ వద్ద కనీస రక్షణ లేని విద్యుత్ నియంత్రిక ఏర్పాటు చేయడంతో పరిసరాలలో సంచరించే ఒక పాడి ఆవు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. నేతింటి నీలయ్య అనే రైతుకు చెందిన ఆవు శనివారం ఉదయం మేతకు మేస్తూ విద్యుత్ నియంత్రకకు తగిలి మృతి చెందిందని నీలయ్య ఆవేదన వ్యక్తం చేశారు . విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్య ఫలితంగా పేద రైతు కుటుంబానికి చెందిన ఆవు మృతి చెందిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ నియంత్రిక వద్ద కంచి ఏర్పాటుచేసినా ఇలాంటి ప్రమాదం చోటుచేసుకుని ఉండేది కాదని, ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని తగిన చర్యలు చేపట్టాలని, ఇంకొక ప్రమాదం జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలోఎన్నో మూగజీవులు కరెంటు షాక్ తగిలి ఇక్కడ మృతి చెందాయని, పలుమార్లు సంబంధిత అధికారులకు ఎంత మొరపెట్టుకున్నా పెడచెవిన పెట్టి పట్టించుకోకపోవడం వల్ల మరో ప్రమాదం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆవు మృతికి బాధిత రైతుకు తగిన న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆలయ అభివృద్ధి కి వైసీపీ నేత విరాళం



**కొత్తూరు, జూన్ 7, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మెట్టూరు బిట్ 2 నిర్వాసిత గ్రామంలో నిర్మాణం చేపడుతున్న శ్రీ ఉమా కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి వైసీపీ నేత కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ యాభై వేల రూపాయలు విరాళం ఆలయ కమిటీకి అందజేశారు.రెండవ విడత లో జరగబోవు అన్నసంతర్పణ కార్యక్రమానికి 10 ప్యాకెట్లు బియ్యం వితరణ చేశారు. ఇవి కాకుండా దేవాలయం అభివృద్ధి లో భాగంగా ఆలయం ముందు ఫ్లోరింగ్ కు తనవంతు సహాయం గా యాభై బస్తాల సిమ్మెంట్ విరాళంగా ఇస్తానని కమిటీకి హామీ ఇచ్చారు. నిర్వాసితులు తమ ఆర్థిక సహాయం తో నిర్మిస్తున్న దేవాలయం అభివృద్ధి తనవంతు సహాయం అందించానని అన్నారు. దేవాలయం అభివృద్ధి లో తాను భాగస్వామ్యం అయినందుకు ఎంతో సంతోషం గా ఉందని సూర్యనారాయణ అన్నారు.తన వంతు సహాయం చేసినందుకు కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలియ జేశారు.

## నిరాధారమైన ఆరోపణలు సరికాదు.

- పలాస వ్యాపారులతో వి.సి కు సంభంధమేంటి
- మాజీ మంత్రి పై మండి పడ్డ వజ్జ బాబూరావు



**పలాస, జూన్ 7, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు మతి భ్రమించి ప్రతీసారి నిరాధారమైన ఆరోపణలు చేస్తూ,అల్లుడు ట్యాక్స్ అనే పాట పాడుతున్నారని తమ నాయకుడు వెంకన్న చౌదరి ఎక్కడైనా అవినీతి కి పాల్పడినట్లు నిరూపిస్తే తాము దేనికైనా సిద్ధపడతామని, పలాస వ్యాపారాలతో అల్లుడుకు సంభదం ఏమిటని ఎపిటిపిసి చెర్మన్ పజ్జ బాబూరావు అన్నారు. ఆయన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు టిడిపి నాయకులు మాట్లాడుతూ ఇసుక, మట్టి, కంకర, మద్యం దందాలను నిరూపించగలవా అని ప్రశ్నించారు. మద్యం క్వార్టర్ పై పది రూపాయలు అదనపు వసూళ్లు అంటున్నారని మీరు మేము రెండు బందాలుగా పరిశీలిద్దామని ఎక్కడైనా అలా జరుగుతుంటే వారిపై చర్యలు తీసుకుందామన్నారు.ఏ వ్యాపారంలోనాయినా తప్పు జరిగితే సంభందిత శాఖ చర్యలు తీసుకుంటుందని చెప్పడానికి నీవు ఎవరని ప్రశ్నించారు.తప్పు జరిగితే పట్టుకొని కేసులు పెట్టుంచుకోవాలని సవాల్ విసిరారు. ఇన్ కంట్యాక్స్ చెల్లించిన వైద్యుడువు పేదలకు అందాల్సిన రేషన్ తెల్లకార్డు ద్వారా సరుకులు తీసుకొన్న దొంగవు నీవు అని,అందరికి నీతులు చెబుతావా అని ప్రశ్నించారు. పలాసలో డంప్ చేసిన ఇసుక అంతా నీవు అమ్ముకోవడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కంకర అంతా అమ్ముకొని బోడికొండలను చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గత ఐదేళ్లు నీకు, నీ భార్యతో పాటు ఆ నలుగురుకు పలాస ప్రజలు ట్యాక్సు కట్టారన్నారు. ప్రతీ సారి అల్లుడు ట్యాక్స్ అంటే మేము కూడా నీ భార్య ట్యాక్స్ అని అనగలమన్నారు. వి.సి కి ఉన్న వ్యాపారాలు చూసుకొవడానికే సమయం సరిపోదనే సంగతి నీకు తెలుసా అని ప్రశ్నించారు. గౌతు కుటుంబానికి పలాసలో కొత్తగా కట్టిన ఇళ్లు తప్ప మరొక ఆస్తి లేదన్నారు. అప్పలరాజు తెల్లకార్డు ద్వారానే రాజా లాడ్జి కొనుగోలు చేశారా అని ప్రశ్నించారు. వి.సి గ్లో సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు తప్పితే ఎటువంటి టాక్స్ లు తీసుకోవడం తెలియదన్నారు. అప్పలరాజు పాలనలో ఎంఐజి లేఅవుట్లో ఎకరాలు ఆస్తి కొట్టేయడం, వ్యాపారులు వద్ద ట్యాక్సు వసూలు చేయడం అందరికి తెలిసిందేనన్నారు. 2019లో అల్లుడు ట్యాక్స్ పాట పాడి సెక్సన్ అయ్యారని 2025లో కూడా అదే పాట పాడి సెక్సన్ కావాలని చూస్తున్నావని గతంలో కంటే మరింత పరాభవం ఎదుర్కొంటావని హెచ్చరించారు. నీ పాలనలో సాగునీరు, తాగునీరు అందివ్వలేకపోయావని, ఒక ఆడపిల్ల ఎమ్మెల్యే అయిన తరువాత పలాస ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించి కోట్లాది రూపాయలతో అభివద్ధి పనులు చేపడుతుంటే ఓర్వలేక పిచ్చిపట్టినట్లు మాట్లాడుతున్నారన్నారు. వ్యాపారులు తప్పు చేసినట్లయితే వారిపై కేసులు కట్టించి శిక్షించు అంతేకాని వి.సి, గౌతు కుటుంబంపై నిందలు వేస్తే దానికి తాము ధీటుగా సమాదానం చెప్పడమే కాకుండా అప్పలరాజుపై పరువునష్టం దావా కూడా వేయాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో టిడిపి నాయకులు లొడగల కామేశ్వరరావు, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, గాలి క్రిష్ణారావు, మలిపెద్ద నరేంద్ర కుమార్ (చిన్ని),సవర రాంబాబు, యవ్వారి మోహనరావు, పైల చక్రధర్, గురిటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులకు గొర్రె మృతి



**మెలియాపుట్టి, జూన్ 7, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం సిరియాకండి గ్రామంలో భారీ వర్షానికి విద్యుత్ స్తంభం పడిపోయింది.ఒక గొర్రె మృత్యువాత పడగా, గొర్ల కాపరికి గాయాలయ్యాయి. శనివారం సాయంత్రం కురిసిన వర్షానికి మెలియాపుట్టి - పాతపట్నం రహదారి పై సిరియాకండి గ్రామానికి చెందిన పల్ల అప్పన్న అనే గొర్ల కాపరి గొర్రెలను మేతకు తీసుకువెళ్లి ఇంటికి తీసుకు వెళు తుండగా ఈదురుగాళ్లకు స్తంభం పడిపోయింది. ఈ ఘటంలో ఒక గొర్రె మృత్యువాత పడగా అతనకు గాయాలయ్యాయి.

## వెబ్ కౌన్సిలింగ్ వద్దు మాన్యూవల్ కౌన్సిలింగ్ కావాలి



**కోటబొమ్మాళి, జూన్ 7, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయల బదిలీలు మాన్యూవల్ గా నిర్వహించాలని ఉపాధ్యాయ ఐక్య వేదిక ప్రతినిధులు గొండు నారాయణరావు, సీపాన త్రినాధరావు, ఆనందరావులు అన్నారు. శనివారం స్థానిక మండల విద్యా శాఖా కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలను వెబ్ ఆప్షన్లు ద్వారా కాకుండా మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని విద్యాశాఖ మంత్రి, అధికారులకు తెలియజేసిన పట్టించుకోకుండా మండల విద్యాశాఖాధికారుల ద్వారా కార్యాలయానికి ఉపాధ్యాయులను పిలిపించుకొని వారి ద్వారా వెబ్ ఆప్షన్లు పెట్టించాలని ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఐక్య వేదిక పిలుపు మేరకు నిరసనలు చేపడుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక ప్రతినిధులు గోవిందరావు, మన్మధ, సంజీవరావు, కమలాభాయ్, సింహాచలం, వెంకటరావు, వైకుంఠరావు, ఆధినారాయణ, చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.

## నంబాళ్ల కుటుంబాన్ని పరామర్శించిన న్యూడెమోక్రసీ రాష్ట్ర బృందం



**కోటబొమ్మాళి, జూన్ 7, మేజర్‌న్యూస్:** సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాళ్ల కేశవరావును రాజ్యం కర్కశంగా హత్య చేసిందని న్యూ డెమోక్రసీ బృందం స్పష్టం చేసింది. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి. ప్రసాద్, శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి తాంద్ర ప్రకాష్, సహాయ కార్యదర్శి వంకల మాధవ్ వున్నారు. శనివారం న్యూ డెమోక్రసీ రాష్ట్ర ప్రతినిధి బృందం నంబాల కేశవరావు స్వగ్రామం జియ్యన్న పేట వెళ్ళింది. ఆ బృందం కేశవరావు తల్లిని పరామర్శించింది. ఈ సందర్భంగా వారు కేశవరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించింది. ఆ తల్లితో వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కన్నతల్లి గర్భశోకానికి గురైనా వేల మంది తల్లుల కన్నీరు తుడవడానికి ఆయన విశ్వమానవుడుగా మారాడన్నారు. ఆయన తల్లికి ఓదార్పు మాటలు చెప్పారు. కేశవరావు మరణం కన్నతల్లిగా మీ గర్భశోకం ఎలా వుందో వేలు లక్షల ఆదివాసీ తల్లులకు అంతకంటే శోకాన్ని మిగిలించ్చిందని ఆమెను ఓదార్చారు. కార్పొరేట్ ఫాసిజం దేశంలో సహజ వనరులును బహుళ జాతి కంపెనీలకు అప్పగించడానికి మోది సర్కార్ తగలబెడుతున్న విషయాన్నీ ఆమెకు చెప్పారు. మీ కొడుకు చితాభస్మాన్ని సైతం ఇవ్వని ఈ పాపిష్టి పాడు

## అమరావతి రాజధాని మహిళలను కించపరచటం..

### వైసీపీ దిగజారుడుతనానికి పరాకాష్ట: భూదేవి



**పాలకొండ, జూన్ 7, మేజర్ న్యూస్:** అమరావతిపై సాక్షి టీవీలో ప్రసారమైన జర్నలిస్టుల వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ మహిళల గౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయి. వైసీపీ నేతలు, సాక్షి మీడియా పెద్దలు ఇవాళ సిగ్గుతో తలదించుకోవాలి. అమరావతి ఉద్యమం చేసిన మహిళల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో సాక్షి చేస్తున్న విష ప్రచారం.. వైసీపీ దిగజారుడుతనానికి పరాకాష్ట. మహిళలపై సాక్షి డిబేట్‌లో జర్నలిస్టుల ముసుగులో ఉన్న సంస్కారహీనులు, కిరాయి మనుషులు నీచపు వ్యాఖ్యలు చేశారు. ఇది ముమ్మాటికీ రాష్ట్ర మహిళల వ్యక్తిత్వంపై దాడే దేవతల రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అంటూ మహిళలను కించపరుస్తూ, జుగుప్సాకరంగా మాట్లాడుతున్న వైసీపీ ఉన్మాదులు తక్షణమే బుద్ధి మార్చుకోవాలి. మహిళలకు క్షమాపణలు చెప్పాలి అమరావతి మహిళా ఉద్యమ నేతలను వేశ్యలు అని అంటున్న సాక్షి జర్నలిస్టులను చెప్పుతో కొట్టాలన్నారు.

## రెండో అంతస్తు నుండి కిందపడిన చిన్నారి ప్రాణాలు కాపాడిన మెడికవర్ వైద్యులు



**శ్రీకాకుళం, జూన్ 7, మేజర్‌న్యూస్:** రెండో అంతస్తు నుంచి కిందపడి తీవ్ర గాయాలపాలైన చిన్నారి ప్రాణాలు నిలబెట్టారు శ్రీకాకుళం మెడికవర్ వైద్యులు. కుప్పిలి గ్రామా నికి చెందిన 20 నెలల చిన్నారి డి. జష్వితరెడ్డి ప్రమాదవశాత్తు ఇంటి రెండో అంతస్తు నుంచి కింద పడింది. తీవ్ర గాయాలపాలైన చిన్నా రిని మెడికవర్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న చిన్నారికి డాక్టర్ సీపాన రాజేష్, డాక్టర్ శ్రీరంగ నేతృత్వంలోని బాల వైద్య న్యూరో క్రిటికల్ కేర్ బృందం అధునాతన పద్ధతుల్లో చికిత్స చేపట్టారు. ప్రాణాపాయం తప్పిందని, పసితనంలో ఇలాంటి ప్రమా దాల వల్ల మెదడు ఇంకా పెరుగుతున్న దశలో ఉండటం వల్ల, చిన్న పొరపాటు కూడా జీవితాంతం ప్రతికూల ప్రభావాలు చూపవచ్చు నని డాక్టర్ రాజేష్ అన్నారు. అత్యవసర న్యూరో మద్దతు, నిరంతర పరిశీలన, ఆధునిక బాల వైద్య చికిత్సలతో చిన్నారిని కాపాడినట్లు తెలిపారు.

## ట్రాఫిక్ నియమాలు తప్పనిసరి: ఎస్సై దుర్గాప్రసాద్



**నరసన్నపేట, జూన్ 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో వాహనదారులందరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని, ఎస్ ఐ దుర్గాప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. వాహన పత్రాల లేని వాహనాలను గుర్తించి అపరాధరుసుం విధించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, త్రిబుల్ డ్రైవింగ్ నిర్వహించరాదని, సూచించారు. వాహనదారులందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఎస్సై దుర్గ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలలో ఏ ఎస్ఐ తులసి నాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల విద్యాలయంలో ప్రవేశాలు

**శ్రీకాకుళం, జూన్ 7, మేజర్‌న్యూస్:** అంబేద్కర్ గురుకుల విద్యాలయాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను గురుకుల ఎంట్రన్స్ టెస్ట్ రాసి, ఉత్తమ ర్యాంకులు పొంది ఎంపిక కాబడిన 5వ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము విద్యార్థిని/విద్యార్థులకు తెలియజేయు సమాచారము ఏమనగా మీరు అప్లికేషను నందు నమోదు చేసిన ఫోన్ నెంబర్ కి మెసేజ్



రూపంలో గాని మరియు సంబందిత పాఠశాల/కళాశాల నుండి సమాచారం తెలియజేయబడును. కనుక విద్యార్థిని/విద్యార్థులు మీకు సమాచారం అందిన వెంటనే నేరుగా పాఠశాల/కళాశాలకు వెళ్లి సీటు ఖరారు చేసుకోవాలని గురుకులాల జిల్లా సమన్వయకర్త శ్రీమతి గుంపుల గ్రేస్ కోరడమైనది. ఇతర వివరములకు ఈ దిగువ తెలియజేసిన నెంబర్ కి ఫోన్ చేసి . సమాచారం పొందగలరు 9701736862/833100521

## శ్రీ వెంకటేశ్వర ఆలయానికి 75 సిమెంట్ బస్తాలు విరాళం

**కశింకోట, జూన్ 7, మేజర్‌న్యూస్:** మండలంలోని నర్సింగ్ పల్లి లో గల శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి బయ్యవరం సాగర్ సిమెంట్ యాజ మాన్యం 75 సిమెంట్ బస్తాలు శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయంలో శ్రీ స్వామి వారి దశావతారాల విగ్రహాల నిర్మాణ



నిర్మాణానికి గాను సాగర సిమెంట్ యాజమాన్యం సిమెంట్ బస్తాలు విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యవతి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**చింతపల్లి, జూన్ 7, మేజర్‌న్యూస్:** వాముగడ్డ గ్రామానికి చెందిన శెట్టి సత్యవతి పార్థివ దేహానికి పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వే శ్వరరాజు నివాళులర్పించారు. అల్లూరి



సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ పరిధిలోని వాముగెడ్డ గ్రామానికి చెందిన శెట్టి చిన్నయ్య పడాల్ కుమార్తె శెట్టి సత్యవతి, గత కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురై, తుదిశ్వాస విడిచారు. ఆమె మరణ వార్తను తెలుసుకున్న పాడేరు శాసన సభ్యులు/ అల్లూరి జిల్లా వైకాపా అధ్యక్షులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు వాముగెడ్డ గ్రామం ను శని వారం సందర్శించారు. ఈ క్రమంలో సత్యవతి పార్థివ దేహానికి పూల మాల వేసి, నివాళులర్పించారు,బి కుమార్తె కోల్పోయి దుఃఖంతో ఉన్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, మాజీ జెడ్పిటిసి మచ్చల మత్య రాజు, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు కంకిపాటి రామారావు, నాయకులు సుమర్ల సూరిబాబు, సాగిన గంగన్న పడాల్, కరుణానిధి, గంగన్న దొర, చైతన్, రామారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణగా శక్తి మొబైల్ యాప్

**శ్రీకాకుళం, జూన్ 7, మేజర్‌న్యూస్:** ంమహిళలకు రక్షణగా శక్తి మొబైల్ యాప్ ఉపయోగపడుతుందని శక్తి టీం పోలీసు సిబ్బంది విస్తృతంగా శక్తి యాప్ గురించి అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం



మహిళలు భద్రత రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో మహిళలు, మహిళా ప్రయాణికులు విస్తృత స్థాయిలో శక్తి బృందాలు శక్తి యాప్ యొక్క ఆవశ్యకత ప్రాధాన్యత శక్తి యాప్ ద్వారా అందించే సేవలు ఇతర ఇతర వివరాలు గురించి విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాకుళం , టెక్కలి మరియు కాశీబుగ్గ పోలీసు సబ్ డివిజన్ పరిధిలో పబ్లిక్ ప్రదేశాలు, షాపింగ్ మాల్ లో శక్తి టీమ్ సిబ్బంది శక్తి యాప్ తో మహిళలు,కు రక్షణ భద్రత ఉంటుందని కావున ప్రతి ఒక్క మహిళ శక్తి యాప్ ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ కావాలని శక్తి బృందాలు మహిళలు తెలియజేశారు. ఈ సందర్భంగా శక్తి యాప్ టీమ్ సిబ్బంది మాట్లాడుతూ శక్తి యాప్ యొక్క ప్రయోజనాలు సేవలు వివరించి మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి అప్ ద్వారా 100,112 మరియు %యూూ% బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని ,మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ ఒక అయుధం గా పనిచేస్తుంది అన్నారు. కావున ప్రతి ఒక్క మహిళ విద్యార్థులు ఈ యొక్క ఫోన్లో డౌన్లోడ్,రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

## ంఘనంగా బక్రీద్ వేడుకలు

**అరకులోయ, జూన్ 7, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల కేంద్రంలో బక్రీద్ వేడుకలను ముస్లింలు శనివారం ఘనంగా నిర్వహించారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా మసీదులో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. త్యాగానికి ప్రతీకగా భావించే ముస్లింలు సమస్త మానవాళికి శాంతి చేకూరాలని కోరుతూ నమాజ్ చేశారు. ఉదయాన్నే ముస్లింలు మసీదు వద్దకు చేరుకొని ఒకరికొకరు ఆ లింగనం చేసుకొని శు భాకాంక్షలు చెప్పుకోవడం కనిపించింది. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు విందు ఏర్పాటు చేశారు.

## నేడు మాజీ ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు పాల్గొనే కార్యక్రమాలు

**అచ్చుతాపురం, జూన్ 7, మేజర్‌న్యూస్:** ఆదివారం ఎలమంచిలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మరియు ప్రస్తుత నియోజకవర్గ ఇన్చార్జ్ యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) పాల్గొనే కార్యక్రమాల వివరాలు ఉదయం 9 గంటలకు రాంబిల్లి మండలం కొత్తపట్నం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ రామారావు కుమార్తె మెచ్యూర్ ఫంక్షన్



లో పాల్గొంటారు. 10.30 నిమిషాలకు అచ్చుతాపురం మండలం కుమారపురం గ్రామ వాస్తవ్యులు రెడ్డి నాగ అప్పారావు కుమార్తెల ఓణీ అలంకరణ కార్యక్రమంలో పాల్గొంటారు అని తెలియజేస్తున్నాము.

## మంత్రి లోకేష్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ మాధవ్ రెడ్డి

**పార్వతీపురం,జూన్ 07, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జూన్ 09వ తారీఖున పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం పట్టణంలోని రాయల్ కన్వెన్షన్ హాల్ నందు పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో



ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సత్కరించుటకు గాను ఏర్పాటు చేసిన "షైనింగ్ స్టార్స్ అవార్డు" కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడే కార్యక్రమానికి వెంకంపేట గ్రామం దగ్గర్లో గల మైదానంలో నిర్వహించు బహిరంగ సభకు రానున్న నేపథ్యంలో, ఈ రోజు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి, రాష్ట్ర ప్రభుత్వ విప్, కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి, పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర, జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్, తో కలిసి జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,రాయల్ కన్వెన్షన్ హాల్ను, బహిరంగ సమావేశ సభాస్తలిని పరిశీలించారు.. తదుపరి జిల్లాకి మొట్టమొదట సారిగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు వస్తున్న నేపద్యంలో పెద్ద ఎత్తున జనాలు వస్తారు అనే ఆలోచనతో పటిష్ట భద్రత , ట్రాఫిక్ తదితర అంశాలలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగాప్రజలు లోపలకి వచ్చే/పోయే మార్గములు, వాహనాల పార్కింగ్ స్థలములు వద్ద బందోబస్తు భద్రత ఏర్పాటులను సమీక్షించి అధికారులకు పలు సూచనలు తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటుగా పార్వతీపురం సబ్ డివిజన్ అధికారి శ్రీమతి అంకిత సురాన,పార్వతీపురం రూరల్ సర్కిల్ సిఐ గోవింద రావు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు మోసపోవద్దు



**రామభద్రపురం, జూన్ 7, మేజర్ న్యూస్:** గ్రామాల్లో ప్రజలు సైబర్ నేరాలపై మోసపోవద్దని ఎస్ఐ వెలమల ప్రసాద్ అన్నారు. శనివారం సాయంత్రం పాత రేగ గ్రామంలో సంకల్పం కార్యక్రమం క్రింద ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరక్కుండా వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేనిచో వెయ్యి రూపాయలు ఫైన్ విధించడం జరుగుతుందన్నారు. అలాగే యువత గంజాయి వంటి డ్రగ్స్ కు పాల్పడినట్లయితే వాళ్ల జీవితం నాశనం అవుతుందని, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రజలు ముందుకు వచ్చి ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారం కొరకు ఒకే తాటిపై నడిచి పోవాలన్నారు. మహిళలు అత్యాచారానికి గురికాకుండా పలుఅంశాలపై తెలియజేసి మహిళా పోలీస్ ను కూడా సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ గొర్లె శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది, నారాయనారావు సురేంద్ర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# “నీడ నిచ్చే చెట్టే” బస్ షెల్టర్..

## దశాబ్దాలు కాలం గా ప్రయాణికులకు నీడనిస్తున్న చెట్టు



**చింతపల్లి, జూన్ 7, మేజర్‌న్యూస్:** దశాబ్దాల కాలంగా మన్య ప్రాంత ప్రయాణికులకు చెట్టే బస్సు షెల్టర్ గా “నీడ” నిస్తోంది.సమీపంలో బస్ షెల్టర్ ఉన్నప్పటికీ ఈ నిద్ర గన్నేరు చెట్టు నీడనే వేచి యుండి, బస్సు కోసం ఎదురు చూస్తూ వారి గమ్య స్థానాలకి చేరుకునే పరిస్థితి మండల కేంద్రమైన చింతపల్లి లో నేడు నెలకొంది. ఒకప్పుడు నియోజకవర్గ కేంద్రమైన చింతపల్లి లో కొన్ని దశాబ్దాల (100 ఏళ్లకు పైగా) కు పైగా వయసున్న ఈ నిద్రగన్నేరు చెట్టు పాత బస్టాండ్ ను అనుకోని ఆసుపత్రికి సమీపంలోని గేటు వద్ద ఉంది. ప్రస్తుతం ఈ చెట్టు వయస్సు వందేళ్ళకు పైగా ఉండవచ్చు నని గ్రామస్తు లంటున్నారు. అయితే చింతపల్లి లో ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ నిర్మాణం జరగక ముందు, చింతపల్లి పాత బస్టాండ్ కు బస్సులు వచ్చి వెళుతుండేవి. ఈ మేరకు ఆసుపత్రి, సమీపంలో ఉన్న పాత బస్ స్టాండ్ వద్ద నున్న చెట్టు నీడ లోనే ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులను కాసేపు నిలిపేవారు. అనంతరం కాంప్లెక్స్ నిర్మించినప్పటికీ చింతపల్లి గ్రామం అంతా కాంప్లెక్స్ దూరంగా ఉండటం తో బస్సులన్ని%శీ%టిని స్థానిక పాత బస్టాండ్ కు పంపించా లని ప్రజలు/ప్రయాణికులు కోరడంతో ఎక్స్ ప్రెస్ బస్ సర్వీసులు మినహా మిగిలిన ఆర్టీసీ సర్వీసులను పాత బస్టాండుకు పంపించేందుకు అధికారులు చర్యలు తీసుకు న్నారు. ఈ క్రమంలో ఎక్స్ ప్రెస్ బస్ సర్వీసులు మినహా మిగిలిన ఆర్టీసీ బస్ సర్వీసులన్నీ ప్రయాణికుల సౌకర్యార్థం పాత బస్టాండుకు వస్తున్నాయి. ఈ క్రమంలో ప్రయాణికులు బస్ ఎక్కిన తర్వాత బస్సులు సమయ వేళలు పాటించుతూ, రాక పోకలు సాగిస్తూ ఉండేవి. ఈ మేరకు ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మా ణం జరగక ముందు బస్ సర్వీసులన్నీ పాత బస్టాండ్ కు వచ్చి వెళు తుండేవి. ఈ నేపథ్యంలో విశాఖ పట్నం, విజయ నగరం, శ్రీకాకు ళం,తుని,అనకాపల్లి, నర్సీ పట్నం, కాకినాడ, పాడేరు తదితర డిపోలకు చెందిన ఆర్టీసీ సర్వీసులు చింతపల్లి మీదుగా విశాఖపట్నం - భద్రా చలం, విశాఖపట్నం -మల్కన్ గిరి, విజయనగరం- భద్రా చలం., శ్రీకాకుళం- మణుగూరు, తుని- సీలేరు, కాకినాడ - మోతుగూడెం, పాడేరు- డొంకరాయి, అరకు- గూడెం,పాడేరు - గూడెం, అనకాపల్లి కే. డి. పేట మీదుగా చింతపల్లి, నర్సీపట్నం - చింతపల్లి, ఇలా వివిధ ఆర్టీసీ డిపోలకు చెందిన బస్సులు చింతపల్లి మీదుగా ఇతర ప్రాంతాలైన మన రాష్ట్రంతో పాటు ప్రస్తుత తెలంగాణ, ఒరిస్సా రాష్ట్రాలకు బస్సుల రాక పోకలు జరుగుతూ ఉండేవి. కారణం ఏదైనాప్పటికీ వీటిలో కొన్ని బస్ సర్వీస్ లు రద్దయ్యాయి.ఇలా ఉండగా బస్సులు కోసం వేచి చూసే ప్రయాణికులకు బస్సులు ఆలస్యమైన, ఎండ వేడి అధికంగా ఉన్న ఈ చెట్టు నీడనే ఉంటూ, బస్సు వచ్చే వరకు ఎదురు చూస్తూ, వేచి ఉంటున్నారు. అంతే కానీ సమీపం లో ఉన్న బస్ షెల్టర్ వద్దకు వెళ్లని పరిస్థితి ఇక్కడ నెలకొంది. ఇలా ఉండగా ప్రయాణికులు సౌకర్యార్థం కొన్నేళ్ళు క్రితం పాత బస్టాండ్ సమీపం లో బస్సు షెల్టర్ ను నిర్మించారు. పాత బస్టాండు కు.సమీపం లోనే, ఈ బస్సు షెల్టర్ ఉన్నప్పటికీ అక్కడికి వెళ్లి వేచి ఉండేందుకు వెళ్ళడం లేదు.పైగా బస్సు షెల్టర్ వద్ద బస్ లు ఆగని పరిస్థితి. బస్ షెల్టర్ సమీపం లో నిర్మించిన మరుగుదొడ్లు నిర్వహణ లేకపోవడంతో దుర్గంధం వెదజల్లు తోంది. ఈ కారణాల వలన బస్ షెల్టర్ ప్రయాణికు లకు ఉపయోగపడటం లేదు.బస్ షెల్టర్ నిర్మాణం మాత్రం బస్సులు ఆగే వద్ద నిర్మించితే ఉపయోగపడి ఉండేదని పలువురు అంటున్నారు. అదేవిధంగా మరుగుదొడ్లను కూడా ఉపయోగంలోకి తీసుకు రావాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ నేపద్యం లో స్థానిక ప్రజలకు /ప్రయాణికులకు చెట్టు నీడే ఎక్కువగా చల్లదనం ను ఇస్తుండటంతో, బస్ కోసం ఎంత సేపైనా పాత బస్టాండ్ సమీపం లోని చెట్టు వద్దనే ప్రయాణికులు వేచి చూస్తు న్నారు. రోజులు, కాలం మారు తున్నప్పటికీ నీడ నిచ్చే ఈ చెట్టు మాత్రం అటు ఆసుపత్రికి వచ్చే రోగులకు వారి సహాయార్థుల తో పాటు ప్రయాణికులకు ఈ చెట్టు ఉపయోగపడుతోంది. దీంతో ఈ చెట్టు తో ఈ ప్రాంత ప్రజలకు/ ప్రయాణికులకు విడదీయరాని అనుబంధంగా ఏర్పడిందనీ చెప్పక తప్పదు. ఇలా ఉండగా గతంలో సంభవించిన హుద్ హుద్ తుఫాను కాలంలో వీచిన ఈదురు గాలులకు ఈ చెట్టు కు నష్టం కలుగుతుందని అందరూ ఊహించినప్పటికీ వారు ఊహలు తలకిందు లయ్యేలా ఈ చెట్టు తట్టుకొని నిలబడసాగింది.ఈ నేపద్యం లో ప్రయాణికులు ఈ చెట్టు నీడనే ఉంటూ ,బస్సులు వచ్చే వరకు వేచి చూసి,తమ ప్రయా ణాలు రాకపోకలు సాగించు తున్నారు/చేరుకుంటున్నారు. ప్రస్తుతం రహదారి విస్తరణ పనులు నేపథ్యంలో ఈ చెట్టు పరిస్థితి ఏం జరుగుతుందోనని వేచి చూడాల్సి ఉందని ఈ ప్రాంతీయులు అంటున్నారు. ఇలా ఉండగా ఇప్పటికే పెరిగిన ఎండలతో ఇబ్బందులకు గురి అవుతున్న మన్యప్రాంత వాసులు, స్థానికులు ,చెట్టు తొలగింపు ప్రక్రియ జరిగిన ట్లయితే, నిలువ నీడ లేకుండా పోతుందని ఈ ప్రాంతీయులు/ ప్రయాణికులు అభిప్రాయ పడుతున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సత్యదేవుని కళ్యాణం!



**విశాఖపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** ఇసుక కొండ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. కళ్యాణం ఉత్సవంలో భాగంగా ప్రత్యేక కళ్యాణ వేదికపై స్వామివారి కల్యాణాన్ని భక్తులు వీక్షిస్తుండగా ఆలయ ప్రధాన అర్చకులు నరసింహమూర్తి ఆచార్యులు స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోత్తముగా జరిపారు. కళ్యాణ ఘట్టంలో భాగంగా ముందుగా దేవతామూర్తులను ఆహ్వానించారు. అనంతరం కన్యాదానం ,మాంగల్య ధారణ, తలంబ్రాలు కార్యక్రమాలను జరిపారు. కళ్యాణం అనంతరం స్వామివారి ముత్యాల తలంబ్రాలను ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం కి అశ్రునివాళి

**గాజువాక, జూన్ 7, మేజర్‌న్యూస్:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు తండ్రి మాజీ శాసనసభ్యులు పల్లా సింహాచలం శనివారం సీతంపేట వద్ద ఉన్న రాజేంద్రనగర్ లో తన స్వగృహంలో స్వర్గస్తులైనారు. ఆయన శాసనసభ్యులు కాకముందే, అనేకమంది వలస కార్మికులకు మరియు పేద ప్రజలకు తన భూములను (పైడిమాంబ కాలనీ, సింహగిరి కాలనీలు)ఉదార సద్భావముతో దానం ఇచ్చి వారి ఆత్మీయతలను, ప్రేమాభిమానాలను పొంది, శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. అలా గాజువాక ప్రజల గుండెల్లో గూడు కట్టుకొన్న నేత నేడు కనుమరు కావడం విచారకరమైన సంఘటన. నేడు స్వర్గస్తులైన వారి ఆశీస్సులు గాజువాక ప్రజలపై మరియు వారి కుటుంబీకుల అందరిపై ఉంచి, ప్రతి ఒక్కరిని ఆశీర్వదించమని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాను.రేపు ఉదయం 6 గంటలకు కొత్త గాజువాక ఎలిమెంటరీ స్కూల్ వద్ద ఉన్న తన స్వగృహం వద్ద నుండి అంత్యక్రియలు ప్రారంభం అగును.. కనుక గాజువాక పుర ప్రజలు పార్టీలకు అతీతంగా వారి ఆత్మ శాంతి చేకూరే విధంగా వారి అంతిమయాత్రలో పాల్గొనవలసినదిగా కోరుకుంటున్నాము.



# ఉపాధ్యాయ బదిలీల్లో మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి



**రామభద్రపురం, జూన్ 7, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ బదిలీల్లో మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని యుటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కే.ప్రసన్నకుమార్ డిమాండ్ చేశారు. మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద శనివారం వెబ్ కౌన్సిలింగ్కు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీటీలకు మ్యాన్యువల్ కౌన్సిలింగ్ జరిపించడం ద్వారా ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రభుత్వం వెబ్ కౌన్సిలింగ్ చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాన్యువల్ కౌన్సిలింగ్ జరపాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ వెబ్ కౌన్సిలింగ్ను అన్ని ఉపాధ్యాయ సంఘాలు బహిష్కరిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు బొప్పే రవికుమార్, ముసలయ్య, వెంకటరావు, కర్రి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన”బక్రీద్” వేడుకలు



**చింతపల్లి, జూన్ 7, మేజర్‌న్యూస్:** త్యాగానికి ప్రతీకగా ముస్లింలు జరుపుకునే పర్వదినం బక్రీద్ అని, దీనినే ఈద్- ఉల్- ఆదా అని కూడా సంబోధిస్తారని స్థానిక మజీద్ గురువు(ఇమామ్) మహమ్మద్ షహిద్ అన్నారు.బక్రీద్ పర్వ దినాన్ని పురస్కరించుకొని శనివారం మజీద్ ఏ క్యూబా లో మత గురువు (ఇమామ్) మహమ్మద్ షహిద్ ముస్లింల చేత నమాజ్ (ప్రత్యేక ప్రార్థనలు) నిర్వహించారు. ఈ సందర్భంగా బక్రీద్ పండుగ విశిష్టతను వివరించారు. ఇలా ఉండగా చింతపల్లి ఏజెన్సీ లోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లింలు ఉదయాన్నే స్థానిక మజీద్ వద్దకు చేరుకొని భక్తిశ్రద్ధలతో నమాజ్ ( ప్రత్యేక ప్రార్థనలు) చేసారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.. అదే క్రమంలో బక్రీద్ పర్వదినము పుర స్కరించుకొని పలువురు ముస్లింలు ఖుర్బానీ ఇచ్చి భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ మేరా సాహెబ్ కమిటీ సభ్యులతో పాటు చింతపల్లి పరిసర గ్రామాల ముస్లింలు, బక్రీద్ వేడుకల్లో పాల్గొన్నారు.

# రేపటి నుంచి ఐటిఐ కౌన్సిలింగ్

**అరకులోయ, జూన్ 7, మేజర్‌న్యూస్:** ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ నివాసానుబంధ పారిశ్రామిక శిక్షణా సంస్థలో ప్రవేశం కోసం ఈ నెల 9వ తేదీ సోమవారం నుంచి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్టు స్థానిక ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ డి. వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన శనివారం మాట్లాడుతూ ఆర్ ఐ టి ఐ లో మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు10వ తేదీ మంగళవారం వరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు.2025-26 వ విద్యా సంవత్సరంలో వివిధ ట్రేడ్ లకు సంబంధించిన సీట్లను భర్తీ చేసేందుకు గాను వరుసగా మూడు రోజులపాటు కౌన్సిలింగ్ నిర్వహించినట్టు ఆయన చెప్పారు.ఈనెల 4,5,6వ తేదీల్లో కౌన్సిలింగ్ నిర్వహించినప్పటికీ కొన్ని సీట్లు మిగిలిపోయాయని,ఈ మేరకు మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం తిరిగి మరో మారు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.కౌన్సిలింగ్ నిర్వహించి జనరల్ సీట్లతో పాటు మిగిలిన ఐ ఎం సి సీట్లను భర్తీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటూనే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఐ ఎం సి సీట్ల కోసం ఎస్టీ అభ్యర్థులు 8 వేల రూపాయలు, ఇతరులు పదివేల రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని ఆయన చెప్పారు.ఈమేరకు తమ ప్రభుత్వ నివాసాను బంధ పారిశ్రామిక శిక్షణ సంస్థలో జరిగే కౌన్సిలింగ్ కార్యక్రమంలో అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని స్థానిక ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ డి. వెంకటేశ్వరరావు తెలిపారు.

# పుల్లల మామిడి గ్రామానికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

**చింతపల్లి, జూన్ 7, మేజర్‌న్యూస్:** పుల్లలమామిడి గ్రామానికి మంచినీటి ట్యాంకర్ల ద్వారా త్రాగునీరును సరఫరా చేయనున్నట్లు చింతపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యు ఎస్ వి శ్రీనివాస రావు తెలి పారు. చింతపల్లి మండలంలోని చౌడుపల్లి పంచాయతీ పుల్లల మామిడి గ్రామంలో ఉన్నటు వంటి మంచినీటి భావి ని గ్రామస్తులు ఉవయోగించకపోవడంతో, ప్రత్యామ్నాయంగా ప్రజల సౌకర్యార్థం వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీరును సరిపడా చేస్తున్నట్టు శని వారం ఆయన తెలిపారు.అదే క్రమంలో సమీపంలో ఉన్న టేకుల వీధి నుండి పైప్ లైన్ ద్వారా మంచినీరును సరఫరా చేయుటకు చౌడుపల్లి గ్రామ పంచాయతీ చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా ప్రస్తుతం వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీరు సదుపాయాన్ని గ్రామస్తులకు అందజేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

